నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 28, జనవరి 2023 16 పేజీలు


# ఆర్టీసి పటిష్టతే ప్రభుత్వ లక్ష్యం



**: సుఖేందర్‌రెడ్డి**

మిర్యాలగూడ అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త

ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చే ప్రభుత్వరంగ రోడ్డు రవాణసంస్థ అర్టీసి పటిష్టతే ప్రభుత్వ ధ్యేయమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ ఆర్టీసి డిపో అందించిన 21 కొత్త బస్సులను 2లో...



2లో...

# జనసంద్రమైన జాన్‌పహాడ్ దర్గా

## దర్గాను దర్శించిన ఎంపీ ఉత్తమ్, ఎమ్మెల్యే శానంపూడి





పాలకవీడు, జనవరి 27 ప్రభాతవార్త

మండలంలోని జాన్‌పహాడ్ దర్గా వద్ద శుక్రవారం ముస్లిం సాంప్రదాయరీతిలో అత్యంత వైభవంగా ఉర్సు ఉత్సవంలో ప్రధాన ఘట్టమైన గంధం ఊరేగింపు జరిగింది. వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో హైద్రాబాద్ నుండి తెచ్చిన గంధంను చందల్‌ఖానాలో ఉంచారు. గంధంను ప్రత్యేకంగా అలంకరించిన గుర్రంపై ఊరేగింపు నిర్వహించారు.

గంధం ఊరేగింపులో గంధం బిందెలను హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ ఎత్తుకుని బయటి వరకు మోసుకువచ్చారు. అనంతరం సంప్రదాయబద్ధంగా ముస్లింలు గంధం తీసుకుని కల్మెట్‌తండా, జాన్‌పహాడ్, చెరువు తండా గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి,





చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

నేడే స్వామి వారి కళ్యాణోత్సవం

అడుగడుగునా గట్టి బందోబస్తు

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా యంత్రాంగం

# ఉత్సవాలకు.. సర్వం సిద్ధం



**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లాకే తలమానికంగా నిలుస్తూ తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుండి ఫిబ్రవరి 2 వరకు జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు అంకుర్పాణగా శనివారం ఉదయం బ్రహ్మోత్సవాలు వేదోక్తంగా ప్రారంభమవుతాయి. శనివారం రాత్రి అనగా తెల్లవారితే ఆదివారం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం శైవాగమన శాస్త్ర ప్రకారం అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బందిని అప్రమత్తం చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా, భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు.

2లో...



2లో...

# చెత్త డంపింగ్‌తో చిక్కులెన్నో!

**అనంతగిరి, ప్రభాతవార్త :** ఉమ్మడి కోదాడ మండలంలోని వెంకట్రాంపురం గ్రామ రెవెన్యూలో 12 ఎకరాల భూమిలో 2012లో డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ సుమారు 100 వాహనాల ద్వారా చెత్తను అక్కడికి తరలిస్తూ ఉంటారు. ఈ చెత్త వలన పరిసర ప్రాంతాలు కాలుష్యం అవుతున్నాయని పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోదాడ పురపాలక సంఘం పరిధిలోని డంపింగ్ యార్డులో చెత్తకు మంటలు పెట్టడం వలన నిత్యాగ్నిహోత్రిలా మండుతూ కాలుష్య కుంపటిగా తయారైంది. రహదారిపై నిత్యం ప్రయాణించే వారిపై విషపూరిత వాయువులను వెదజల్లుతుంది. ప్రజారోగ్యాలకు హానికరంగా మారిన వాయుకాలుష్యంపై స్థానికులు, రైతులు చేసిన ఫిర్యాధులపై నియంత్రణ కరువైందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట ఉత్తమ్ ధర్నా

## కార్యకర్తలపై వేధింపులు ఆపాలని డిమాండ్



16లో..

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**-కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**

వేములపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు ఉచిత శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రాల్లో గ్రంథాలయంలో నిర్వహించిన కంటివెలుగును ఉచితవైద్య శిభిరాన్ని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి పరిశీలించారు.



2లో..

# ఉత్సవాలకు సర్వం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి మరుగుదొడ్లు, మంచి నీటి సదుపాయాలు కల్పించారు. దాదాపు 8-10 లక్షల మంది భక్తులు ఈ సారి బ్రహ్మోత్సవాలలో చెర్వుగట్టుకు వస్తారన్న అంచనాతో ప్రసాదాలు, మౌళిక వసతులను, భక్తులు గుట్టపై సేదతీరేందుకు షెడ్లను నిర్మంచడంతో పాటు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడం, సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు కూడా ఏర్పాటు చేశారు. భక్తులకు ప్రసాదాల కొరత ఉండకుండా లడ్డూలను తయారు చేసి ఉంచినట్లు ఆలయ అధికారులు తెలిపారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్‌టిసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చెర్వుగట్టు క్షేత్రానికి సమీపంలోనే పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. స్వామి వారి కళ్యాణ వేదికను విద్యుత్ కాంతుల ధగధగలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. కళ్యాణ ఘట్టంలో మరో విశేషం శివసత్తుల విన్యాసాలు. సుదూర ప్రాంతాలనుండి కూడా శివసత్తులు ఇక్కడికి వచ్చి స్వామి వారిని కొలిచి తమ విన్యాసాలను ప్రదర్శిస్తారు. అగ్నిగండాలు, తెప్పోత్సవం, వాహనసేవలు, గ్రామోత్సవాలతో ఉత్సవ శోభ మరింతగా పెరుగుతుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా చెర్వుగట్టు రామలింగేశ్వరుని ఆలయం, గట్టు కింద అమ్మవారి ఆలయాన్ని సుందర వర్ణాలతో , విద్యుత్ దీపాలతో అలంకరించారు.

### అధికారుల పర్యవేక్షణ

జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి కూడా అసంఖ్యాక భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు, స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఇక్కడికి తరలి వస్తుండడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్‌డిఓ జయచంద్ర రెడ్డి, డిఎస్‌పి నర్సింహ్మారెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డియం నాగేశ్వరరావు, డిపిఆర్ఓ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ ముజీబుద్దీన్, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బాల శౌరి, గృహనిర్మాణ పి.డి.రాజ్‌కుమార్, పంచాయితీ రాజ్ ఈఈ తిరుపతయ్య, ఆలయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నవీన్ కుమార్, వివిధ శాఖల అధికారుల నేతృత్వంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పూర్తిగా పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారు, స్థానిక ఎంపిడిఓ యాదగిరి ఆధ్వర్యంలో అన్ని మండలాల రెవెన్యూ సిబ్బందితో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

### భద్రత

ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా భక్తుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఆలయ ప్రాంగణం, ఘాట్ రోడ్డు, మెట్ల ప్రాంగణం, అమ్మవారి ఆలయం నుండి యల్లారెడ్డిగూడెంలో గల ఆర్చి వరకు అవసరమైన అన్ని చోట్లలో సిసి కెమెరాలను అమర్చి పూర్తి భద్రతను కల్పించేందుకు జిల్లా డిఎస్పీ నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో డేగ కళ్ళనిఘాతో వందలమంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా డ్రోన్ కెమెరాలను కూడా ఉపయోగించి నిఘా పెడుతున్నట్లు సమాచారం.

### దేవాలయ కార్యనిర్వహణాధికారి : ఎస్.నవీన్

బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తుల కొరకు అన్ని మౌళిక వసతులను, గదులను, ప్రసాదాలను ముందస్తుగానే ఏర్పాటు చేశామని, ఇతర దేవాలయాలనుండి డిప్యుటేషన్‌పై కూడా సిబ్బందిని రప్పించి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి బ్రహ్మోత్సవాలను తిలకించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు జగదీశ్వరరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య , నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎంపి బడుగు లింగయ్య యాదవ్ ,తదితర అతిరధ మహారథులు, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. పుష్కరిణిలో స్నానాలు అచరిండంలో ఇబ్బందులు తలెత్తకుండా షవర్లను కూడా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాల ప్రచారం కోసం ప్రచార రథాలు గత వారం రోజులనుండి అన్ని గ్రామాలలో తిరుగుతున్నాయని , ముఖ్యమైన ప్రాంతాలలో ప్రచార ఆర్చీలను, ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేశామని అన్నారు. భక్తుల కొరకు దేవాలయం ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ దాతృత్వాన్ని ప్రదర్శించి కార్యక్రమ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

# అర్టీసి పటిష్టతే ప్రభుత్వ లక్ష్యం

స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న సంస్థను లాభాలబాట పట్టించడంలో కార్మికులు, అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. రాష్ట్రం లోని నల్లగొండ రీజియన్ పరిధిలోని మిర్యాలగూడ డిపో తృతీయస్థానంలో ఉందని, అదే స్ఫూర్తితో అర్టీసిని కాపాడుకునేందుకు అందరూ సహకరించాలన్నారు. సంస్థల అదాయానికి పెంచుకునేందుకు చేపట్టిన వ్యాపారంలో భాగంగా నిర్వహిస్తున్న కార్గో సేవల ద్వారా అదాయం మెరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డిపో మేనేజర్ బొల్లేదు పాల్, సిఐ సంధ్యారాణి, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు నూకల హన్మంతరెడ్డి, చిట్టిబాబునాయక్, మదార్‌బాబు, లక్ష్మినారాయణ, నాగార్జునాచారి, కౌన్సిలర్ నిరంజన్‌రెడ్డి, అర్టీసి సిబ్బంది అకిల్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు

వేములపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 6049 మంది జనాభాకు గాను 2419మందికి కంటి వెలుగులో పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా నేటి వరకు 813మందికి స్కినింగ్ పరీక్షలు చేసి 333మందికి కళ్ళజోళ్ళు అందించగా మరో 75మందికి ప్రత్యేక కళ్ళజోళ్ళ కోసంఆర్డర్‌పెట్టి 143మందికి కంటి ఆపరేషన్లు చేసేందుకు గుర్తించడం జరిగిందని వైద్య సిబ్బంది తెలియజేయగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 74బృందాలను ఏర్పాటు చేసి 100రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకుని కంటి వెలుగు కార్యక్రమాన్ని పకృడ్భందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి శిభిరానికి వచ్చే ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన కంటి అద్దాలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, తహశీల్దార్ వెంకటేశం, ఎంపిడిఓ అజ్మీరా దేవిక, స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, మండల వైద్యాధికారి డా.సుచరిత, డా.రోహిత్, సూపర్‌వైజర్ పద్మ, ఎఎన్ఎం శైలజ, ఎంపిఓ సంగీత, గ్రామపంచాయతీ కార్యదర్శి గజగంటి శ్రవణ్‌తో పాటు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# జనసంద్రమైన జాన్‌పహాడ్ దర్గా

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌లు దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు గురువారం అర్ధరాత్రి నుండి దర్గా వద్దకు చేరుకుని గంధం ఊరేగింపులో పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు తరలిరాగా జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవం జనసంద్రమైంది. భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తగిన ఏర్పాట్లు చేసింది. గంధం ఊరేగింపు అనంతరం దర్గాను చేరుకునే సరికి భక్తుల సంఖ్య లక్షకు పైగా చేరుకుంది. ఊరేగింపుగా తీసుకువచ్చిన గంధంను అందుకునేందుకు భక్తులు ఉత్సాహాన్ని చూపించారు. ఊరేగింపుగా తీసుకువచ్చిన గంధం దర్గాలోపలికి తీసుకువచ్చి హజరత్ సయ్యద్ మొహినుద్దీన్‌షా, జాన్‌పహాడ్ షహీద్ రెహమతుల్లా సమాధులపై ఎక్కించారు. గంధం ఎక్కించేటప్పుడు దర్గాలోని భక్తులను బయటకు పంపించి గంధాన్ని సమాధులపైకి ఎక్కించారు. దర్గా పరిసరాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయడంతో భక్తులు తొక్కిసలాట లేకుండా దర్శనం చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్‌శాఖ తగిన జాగ్రత్తలు తీసుకుంది. జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవానికి విచ్చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి సిఎం కెసిఆర్ అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మతసామరస్యం చాటేలా జరిగే జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజలకు జాన్‌పహాడ్ సైదులు ఆశీస్సులు ఉండాలని, అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ జాన్‌పహాడ్ దర్గాపై ప్రత్యేక దృష్టిసారించడం జరిగిందన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు వివిధ శాఖల ఆధ్వర్యంలో సమన్వయంతో చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా సిసి కెమెరాల సహాయంతో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెవిన్యూ, వైద్య, ఆరోగ్య, ఎక్సైజ్, అగ్నిమాపక, పంచాయితీరాజ్, ఆర్టీసి తదితర శాఖలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి భక్తులకు సేవలందించారు. ముఖ్యంగా డెక్కన్ సిమెంట్స్ కర్మాగార యాజమాన్యం ట్యాంకర్ల ద్వారా నిరంతరాయంగా మంచి నీటిని సరఫరా చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. స్వల్ప గాయాలకు గురైన భక్తులకు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. భక్తుల కోసం మిర్యాలగూడ, కోదాడ డిపోల నుండి నేరేడుచర్ల, దామరచర్ల మీదుగా జాన్‌పహాడ్ దర్గా వరకు ప్రత్యేక బస్సులను నడిపించారు. సిఐ రామలింగారెడ్డి, ఎస్‌ఐలు సైదులుగౌడ్, నవీన్, రవి, తహసీల్దార్‌లు శ్రీదేవి, సరితలు, ఎంపీడీవో వెంకటాచారిలతో పాటు 450 మంది పోలీస్ సిబ్బంది భక్తులకు సేవలందించారు.

# హెల్త్ సిబ్బంది హరిసాగర్‌కుగుండెపోటు

## - వాట్సప్ మెసేజ్‌కు స్పందించిన మంత్రి హరీష్‌రావు

**నేరేడుచర్లటౌన్ జనవరి 27 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకంలో విధులు నిర్వహిస్తున్న నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ విటికాల హరిసాగర్ శనివారం గుండెపోటుతోతీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాలకీడు మండలం సజ్జాపురంగ్రామంలో హరిసాగర్ విధులు నిర్వహిస్తున్నాడు. నేడు అదే మండలంలో జాన్‌పహాడ్‌దర్గా ఉత్సవాలు జరుగుతుండగా దర్గా వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్యాధికారి సీతామహాలక్ష్మితో కలిసి కారులో అక్కడకు వెళ్లి శిబిరాన్ని పరిశీలించి తిరిగి సజ్జాపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరానికి వస్తుండగా మార్గమధ్యలో కోమటికుంట గ్రామం వద్ద హరిసాగర్ గుండెపోటుతో అస్వస్థతకు గురైనాడు. వెంటనే చికిత్స నిమిత్తం మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్తితి విషమంగా ఉండటంతో హైద్రాబాద్‌కు తరలించాలని వైద్యులకు సూచించారు. దీంతో స్పందించి తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిసుదర్శన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు వాట్సప్ మెసేజ్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే స్పందించి ఓఎస్‌డి శ్రీనివాస్‌కు ఫోన్ చేసి మెరుగైన వైద్యంకోసం హైద్రాబాద్ నిమ్స్‌కు తరలించాలని సూచించారు. మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విధినిర్వహణలో ఉన్న సిబ్బందికి గుండెపోటు వచ్చిన విషయాన్ని వాట్సప్ మెసేజ్ ద్వారా మంత్రి స్పందించడం పట్ల వైద్యసిబ్బంది పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చెత్త డంపింగ్‌తో చిక్కులెన్నో!

65వ నెంబర్ జాతీయ రహదారిపై గల కోదాడ పట్టణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపారానికి అనుకూలమైన ప్రాంతంగా ఉండేది. దీంతో 2011లో నాటి ప్రభుత్వం కోదాడ పట్టణాన్ని మున్సిపాలిటీగా ప్రకటించింది. అటు తరువాత కోదాడ పట్టణం అనేక రంగాల్లో ఆధునికమైన పద్ధతులతో అభివృద్దిని సాధించింది. దీని నుండి వెలువడే చెత్త చెదారాలను డంపింగ్ చేయుటకు ఉమ్మడి కోదాడ మండలంలోని వెంకట్రాంపురం గ్రామ రెవిన్యూలో 12 ఎకరాల భూమిలో 2012లో డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. ప్రతి రోజు సుమారు 100 వాహనాల ద్వారా చెత్తను అక్కడికి తరలిస్తూ ఉంటారు. ఈ చెత్త వలన పరిసర ప్రాంతాలు కాలుష్యం అవుతున్నాయని పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోదాడ పురపాలక సంఘం పరిధిలోని డంపింగ్ యార్డులో చెత్తకు మంటలు పెట్టడం దలన నిత్యాగ్నిహోత్రిలా మండుతూ కాలుష్య కుంపటిగా తయారైంది. రహదారిపై నిత్యం ప్రయాణించే వారిపై విషపూరిత వాయువులను వెదజల్లుతుంది. ప్రజారోగ్యాలకు హానికరంగా మారిన వాయుకాలుష్యంపై స్థానికులు, రైతులు చేసిన ఫిర్యాధులపై నియంత్రణ కరువైందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పురపాలక సంఘం పరిధిలోని వెంకట్రాంపురం డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త చెదారం, ఇతర వ్యర్థాలు గుట్టలు గుట్టలుగా పడి ఉన్నాయి. దీంతో కొంత కాలంగా కాలుతున్న ఈ వ్యర్థాల నుండి దట్టమైన పొగలు వెలువడుతూ వాయు కాలుష్యం ఉత్పత్తి కేంద్రంగా స్థానిక డంపింగ్ యార్డు తయారైంది. వాస్తవానికి ఇళ్ల నుండి సేకరించిన వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేయడంతో పాటు అందులోని ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను కూడా వేరు చేయాలి. ఇలా వేరు చేసిన తడి చెత్తను కంపోస్టు కింద మార్చాలి. కానీ స్థానికంగా ఆ పని జరగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడి డంపింగ్ యార్డులో చెత్తలో రబ్బరు, ప్లాస్టిక్, థర్మకోల్, ఫైబర్ మొదలైన పనికిరాని వస్తువులను వేరు చేయడం లేదంటున్నారు. డంపింగ్ యార్డు పరిసరాలు, కాలుష్యంతో నిండి ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని, డంపింగ్ యార్డులను ఇక్కడి నుండి తొలగించి భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కానీ ఫలితం లేకుండా పోయింది. మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డులో చెత్త కాలుతున్న మంటలను అదుపులోకి తీసుకుని వాయు కాలుష్యం లేకుండా చూడాల్సిన అధికారులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో డంపింగ్ యార్డు చుట్టుపక్కల గల తండాలు, కాలనీలు, గ్రామాలే కాకుండా యార్డు పక్క నుండి రాకపోకలు సాగిస్తున్న ప్రయాణీకులు, డంపింగ్ యార్డు కాలిపోవడంతో వెలువడుతున్న దుర్వాసన పొగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. ఈ కాలుష్యం వలన పరిసరాల్లో నివసిస్తున్న ప్రజలకు రోగాలు వచ్చి, ఇబ్బందులు ఎదురై ప్రాణ నష్టం జరిగితే ఎవరు భాద్యులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలోని ఇండ్లు, వ్యాపార సంస్థల నుండి, దవాఖానాల నుండి సేకరించిన తడి, పొడి చెత్తను డంపింగ్ చేయడం వలన డంపింగ్ యార్డు చుట్టూ ఉన్న నాలుగు గ్రామాలకు ఇబ్బందికరంగా పరిణమించిందంటూ ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టారు. చుట్టూ ఉన్న పొలాలు కాలుష్యంతో పంట సరిగా పండడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. డంపింగ్ యార్డు చెత్తా చెదారంపై వాలిన ఈగలు మామిడికాయలపై వాలి మామిడి కాయలకు వైరస్ సోకడంతో ఎవరై కొనుగోలు చేయడం లేదని దీంతో తోటలను తొలగించాల్సి వస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. డంపింగ్ యార్డు నుండి వచ్చే పొగ రాత్రి వేళల్లో ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన వలన ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డు ద్వారా గాలి, నీరు, పరిసర ప్రాంతాలు కలుషితం కావడం వలన శ్వాస సంబంధిత వ్యాధులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు పేద ప్రజలని, రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి అన్నారు. ఇలాంటి పేదవారు రోజుకు రూ. 200 నుండి 500 వరకు సంపాదన ఉంటే ఒకేసారి ఆసుపత్రికి వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయడంతో అప్పులపాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డంపింగ్ యార్డును వేరే దగ్గరకు తరలించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు భాదాతప్త హృదయాలతో విన్నవిస్తున్నామని పలువురు గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# కంటి వెలుగు దేశానికే ఆదర్శం

*కోదాడ రూరల్, జనవరి 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని లక్ష్మీపరురం కాలనీ, 2వ వార్డులోని ఆకృతి స్కూల్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ముందు చూపుతో చేపట్టిన కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి చూపు సమస్యతో భాదపడే వారి బాధలు తీర్చేందుకు సిఎం కెసిఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పట్టణంలోని అందరూ కంటి పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలతో పాటు ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్




దారావత్ కైలా స్వామినాయక్, వైద్యాధికారులు వేణుగోపాల్, అశోక్, బిఆర్ఎస్ నాయకులు బషీరుద్దీన్, సాధిక్, గురునాధం, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టాలని ధర్నా

*నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త*



మండలంలోని నారాయణపురం గ్రామ క్రాస్ రోడ్డు నుండి కిలోమీటర్ దూరం రోడ్డు అధ్వాన్నంగా తయారైనందున బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. కొంతసేపు రోడ్డుకు అడ్డంగా కూర్చుని రాస్తారోకో చేశారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ మాట్లాడుతూ గతంలో బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు మధ్యలో వదిలేసి వెళ్లారని ఆరోపించారు. రోడ్డు గుంతలతో నిండి రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మిగిలిన రోడ్డంతా బిటి వేసి కిలోమీటర్ దూరం వదిలేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరారెడ్డి, వెంకటరెడ్డి, భిక్షంరెడ్డి, వెంకన్న, నర్సింహారెడ్డి, సోమశేఖర్, నర్సిరెడ్డి, విజయ్, వంశీ, శ్రీరామ్, శ్రీకాంత్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

*నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త*



ప్రభుత్వం పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముల్కలపల్లి రాములు అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వ నమోదు సందర్బంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హులు ఏళ్ల తరబడి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకై ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమి పేదలకు పంపిణీ చేయాలన్నారు. ఇంటి స్థలం ఉన్న లబ్దిదారుడికి ఇళ్లు నిర్మించుకునేందుకు రూ. 6 లక్షలు ఇవ్వాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జానయ్య, రామకృష్ణారెడ్డి, సయ్యద్ హుస్సేన్, మల్లెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత వ్యవసాయంపై అవగాహన

*నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామంలో సమీకృత వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న లక్ష్మీప్రియ ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం కట్టంగూరు మండలం అయిటిపాముల గ్రామానికి చెందిన 40 మంది మహిళలు సందర్శించారు. గ్రామానికి చెందిన వాసికర్ల శేషుకుమార్ పుట్టగొడుగుల పెంపకం, వానపాముల ఎరువుల తయారీ, సహజ సిద్ద వ్యవసాయంలో భాగంగా ఘన జీవామృతం, పలు రకాల ద్రావణాలు, సహజ సిద్ద ఎరువులు తయారు చేస్తుండగా మహిళలకు అవగాహన కల్పించారు. మహిళా రైతులు నాబార్డు సహకారంతో క్షేత్రాన్ని సందర్శించి సమీకృత వ్యవసాయంపై అవగాహన పొందారు. పశుగ్రాసాల సాగు, గొర్రెలు, నాటు కోళ్ల పెంపకం, పండ్ల, పూల తోటల, కూరగాయల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు వరికి బదులుగా సమీకృత వ్యవసాయం చేసి ఆదాయం పొందాలన్నారు. ఆదాయ, వ్యయాలపై శేషుకుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# తేజ స్కూల్‌లో ప్రధాని పరీక్ష పే చర్చా కార్యక్రమ వీక్షణ

*కోదాడ టౌన్, జనవరి 27 ప్రభాతవార్త*



9, 10వ తరగతి విద్యార్థులతో ప్రధాన మంత్రి మోదీ పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని స్థానిక తేజ పాఠశాల, తేజ టాలెంట్ స్కూల్ విద్యార్థులతో కలిసి శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, బొలిశెట్టి కృష్ణయ్య, సాతు లూరి హనుమంతరావు, ఒరుగంటి పురుషోత్తంరావు, కొల్లే రవి కుమార్, చల్లా వెంకటకృష్ణ, కోటకొమ్ముల భాగ్యలక్ష్మి, రణబోతు శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోవింద్ విష్ణుశర్మ స్వామిజికి ఘన స్వాగతం

*మునగాల, జనవరి 27 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఆకుపాముల గ్రామపంచాయితీ పరిధిలో నిర్మాణంలో ఉన్న హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయం హైద్రాబాద్ నుండి విజయవాడకు వెళ్తున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన హిందూ ధార్మిక పరిషత్ సనాతన ధర్మ ప్రచారకులు, ట్రస్టు పీఠాధిపతి గోవింద్ విష్ణుశర్మ స్వామిజికి గ్రామ సర్పంచ్ కేశగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి స్వామిజి ఆలయ నిర్మాణ పనులు పరిశీలించి పలు సూచయనలు చేశారు. ఈ సందర్బంగా స్వామిజిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేమూరి సత్యనారాయణ, పోలంపల్లి వెంకటనారాయణ, తాళ్లపాక బాబు, బొలిగొర్ల మట్టయ్య, చిన్ని కేశవన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గర్భకోశ పశు వైద్య శిబిరం

*మునగాల, జనవరి 27 ప్రభాతవార్త*



మండలంలోని ముకుందాపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత గర్భకోశ పశు వైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి భాస్కర్ తెలిపారు. ఈ శిబిరంలో 103 పశువులకు చికిత్సలు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల పశు వైద్యాధికారి హరిత, నడ గూడెం పశు వైద్యాధికారి అఖిల, గ్రామ సర్పంచ్ పందిరి కళావతి నాగిరెడ్డి, ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపిటిసి ఇందిర, పందిరి నాగిరెడ్డి, నూకమళ్ల రామకృష్ణ, గోపాలమిత్ర కిన్నెర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిరానికి రూ. 25 వేలు విరాళం

*నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి దాత ముందుకు వచ్చి రూ. 25 వేలు విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన మేకల గంగరాజు విరాళాన్ని శుక్రవారం అందజేసినట్లు ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్బంగా దాతను అభినందించారు. ఆలయంలో భోజన శాల నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 20 వేలు ఆర్థిక సహాయం

*నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేయగా ప్రిలిమ్స్, ఫిజికల్ టెస్ట్‌లో అర్హత సాధించి మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఉద్యోగులు శుక్రవారం రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మెయిన్స్‌లో కూడా ప్రతిభను చాటి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున నలుగురు అభ్యర్థులకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ కోఆర్డినేటర్ పాతకొట్ల ప్రకాష్, మరియమ్మ, ప్రమీల, నాగరాజు, కోటి, అక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ తాశీల్దార్‌కు సిబ్బంది సన్మానం

*మద్దిరాల, జనవరి 27, ప్రభాతవార్త:*

జిల్లాలో ఉత్తమ తాశీల్దార్‌గా ఎంపికైన అమిత్‌సింగ్ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటి తాసీల్దార్, అమీన సింగ్‌ను పూల మాలలు, శాలువాలతో సన్మానించారు.



## సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

*హాలియా, ప్రభాతవార్త జనవరి 26:*



హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు ధర్మానాయక్ ఇంటి నుంచి బాలునాయక్ ఇంటి వరకు సుమారు 4 లక్షల 40 వేల రూపాయతో 200 మీటర్ల నూతనంగా నిర్మిస్తున్న సీసీ డ్రైనేజీ ( మురికికాల్వ) నిర్మాణ పనులను మున్సిపాల్ కౌన్సిలర్ల ఫోరం జిల్లా చైర్మన్ వర్ర వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీ మేరకు నిధులను మంజూరు చేశారన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



*హాలియా, ప్రభాతవార్త జనవరి 26:*

అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలను అందజేశారు. కార్యక్రమంలో కాట్నం వెంకన్నగౌడ్, షేక్ మౌలాలి, మునగాల సైదయ్య, చింతచర్ల వెంకన్న, మునగాల శివ, షేక్ అలీ, జాన్జనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సమాజ్‌వాసుల బస్సును ప్రారంభించిన స్వామినాయక్



*పెద్దవూర, జనవరి 27 ప్రభాతవార్త:*

మహారాష్ట్రలో జరిగే శ్రీబాలాజీ భగవాన్ ప్రసాద్ స్వీకరణకై అఖిల భారత బంజారా కుంభమేళ జాతర నాగార్జునసాగర్ సత్ సేవాలాల్ ఆశీస్సుల కొరకు వెళ్లుతున్న నియోజకవర్గ బంజారా సమాజ్ బస్సుకు శుక్రవారం వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ రమావత్ స్వామినాయక్, పెద్దవూర మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ హైద్రాబాద్ జాతీయ రహదారిపై జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా నాయకులు బాణావత్ శంకర్‌నాయక్, చీననాయక్, రవినాయక్, వినోద్, రమేష్, బికోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి చైర్మన్ గుత్తా పరామర్శ



*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త:*

మండలంలోని కూరెళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ మోతె నర్సింహారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులను శాసనమండలి చైర్మన్ గుత్తా సుకేందర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ డీసీసీబీ చైర్మన్ మోతె సోమిరెడ్డి, డీఎల్‌డీపీ చైర్మన్, మోతె పిచ్చిరెడ్డి, సర్పంచ్ బాషపోయిన ఉప్పలయ్య, నాయకులు మోతె యాదిరెడ్డి, ఎన్.గణేష్,మణికుమార్, తదితరులు ఉన్నారు.

## బాలికలు ఉన్నత శిఖరాలకు ఎదగాలి




*గుండాల, ప్రభాతవార్త :*

ప్రభుత్వం కల్పించే రాయితీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని కస్తూరిభా పాఠశాలలో ఏర్పాటు ఏసిన కిశోర బాలికల అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్య, ఉద్యోగ అవకాశాలలో బాలబాలికలకు సముచిత స్థానం కల్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. పాఠశాల స్థాయిలోని బాలబాలికలకు మనోధైర్యంతో ముందుకు వెళ్ళేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీవో శ్రీనివాసులు, ఎంఈవో వి.శ్రీధర్, నిర్మలజ్యోతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్‌కుమార్, కేజీబీ పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.గిరివర్ధన్, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫాంసాగుతో రైతులకు లాభాలు



*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త:*

రైతులు ఆయిల్‌పాం మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలని తద్వారా లాభాలు ఆర్జించవచ్చునని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో దూసరిరాజు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌ఫాం మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆయిల్‌ఫాం ద్వారా ఎటువంటినష్టాలు ఉండవని,బిందు సేద్యం ద్వారా ప్రభుత్వం సహాయం చేస్తుందని అన్నారు. జిల్లాలో 116 మంది 456 ఎకరాలలో ఆయిల్‌ఫాం సాగును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోల సత్తయ్య, అర్టికల్చర్ అధికారులు మసీమ, ప్రవీణ్, మరియ, జోష్న, లింగయ్యగౌడ్, కొంతం భాస్కర్, అరుణ, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, వ్యవసాయ అధికారులు ఉన్నారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం



*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త:*

పుడమి సాహితీ వేదిక అవార్డు గ్రహీతలు దొంతూరి భిక్షపతి,పరకల నర్సయ్యలను స్థానిక సర్పంచ్ జొన్నాయికొడె నగేష్ శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రాచీన కళానాటకరంగంలో విశిష్ట సేవలందించినందుకు సన్మానించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బీసు చంద్రగౌడ్, కాస లక్ష్మారెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, గడ్డం దశరథగౌడ్, పోతగాని మల్లేశం, గుండెగాని ఐలయ్య, బూరెడ్డి మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

## మైనార్టీ ఋణాల పరిశీలన

*మోత్కూరు, ప్రభాతవార్త :*

మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ద్వారా మంజూరైన ఋణాలకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శుక్రవారం మోత్కూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమీషన్ సీ.శ్రీకాంత్ ఆధ్వర్యంలో ధరఖాస్తులను పరిశీలించారు. ఇందుకు సంబంధించిన 94 అప్లికేషన్లు రాగా 9 మంది పరిశీలనకు గైర్హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ చరణ్, ధరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు బోయిని నరసింహులుకు గొంతు క్యాన్సర్ రావడంతో అతనికి ఎయిమ్స్ ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహించారు. నిరుపేద కుటుంబమైన నర్సింహులు ఆపదలో ఉన్నాడని తెలిసి బిఆర్ఎస్ యువ నాయకుడు మాదాపూర్‌కు చెందిన గట్టు తేజస్వి నిఖిల్ రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం హాస్పిటల్‌లో నర్సింహులకు అందజేశారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్ మోహన్‌రెడ్డి



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ క్యాలెండర్‌ను సర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీర్ల



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

మాదాపురం గ్రామంలో పిఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం మంజుల, నవీన్‌నాయక్ వివాహ వేడుకకు శుక్రవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ బీర్ల అయిలయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బంజారా వస్త్రధారణలో బీర్ల అయిలయ్య ఘనంగా స్వాగతించారు.

## పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

*పెద్దవూర, జనవరి 27 ప్రభాతవార్త:*



పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెప్పలమడగు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం కంటిచూపు సమస్యల నుండి దూరం కావాలి అని తెలంగాణలో ఒక్కరూ కూడా కంటి సమస్యతో బాధపడకుడదు అని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార యక్రమాన్ని ప్రతి ఒక రరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ ఎంపిపి అంగోత్ భగవాన్‌నాయక్, రాష్ట్ర నాయకులు రంజిత్యాదవ్, రాష్ట్ర నాయకులు గురువయ్య, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, స్థానిక సర్పంచ్ లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ ఎల్లమ్మ, సుంకిశాల ఆర్‌కె, మాజీ సర్పంచ్‌లు పెద్దులు, చెన్నయ్య, వెంకటయ్య, జానపాటి లక్ష్మణ్, బిఆర్ఎస్ యూత్ నాయకుడు కుంటిగొర్ల రాజశేఖర్, నాగరాజు, భిక్షమయ్య, కృష్ణయ్య, నాగయ్య, పలువురు గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల కార్మికుల పిల్లల వర్క్ సైట్ స్కూల్స్‌ను ప్రారంభించిన కలెక్టర్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:
భూదాన్‌పోచంపల్లి మండలం పెద్దగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బూడిద కుంట ప్రాంతంలో వర్క్ సైట్ స్కూలు కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం ప్రారంభించారు. బూడిద కుంట ప్రాంతంలో ఐదారు ఇటుక బట్టీలు



ఉన్నాయి. వీరంతా ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వలస కార్మికులు కాగా కూలి పని రీత్యా తల్లిదండ్రులతో పిల్లలు కూడా వారెక్కడికి వెళితే అక్కడికి వెల్లాసిందే. దీంతో వారి బంగారు భవిష్యత్తుకు బాటుల వేసే చదువులకు ఆటంకం కలుగుతుందని బట్టీల యజమానులు, పిల్లల తల్లిదండ్రుల వారి ఒడిస్సా మాతృభాషలోనే చదువుల చెప్పించేందుకు ఒడిస్సా టీచర్స్ తో సముదాయంలో వర్క్ సైట్ పాఠశాలలను ఏర్పాటు చేసుకుని కలెక్టర్ చేత ప్రారంభం చేయించారు. మొత్తం 5 స్కూల్స్ ను ఏర్పాటు చేశారు. దాదాపు 100 నుంచి 150 మంది



పిల్లలు చదువు కోవడానికి అవకాశం కల్పించారు. ప్రతీ స్కూల్‌లో 25 నుంచి 30 విద్యార్థులు ఉనానరు. ఈ సందర్భంగా కలెక్టర్ స్కూల్ విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఒడిస్సా భాషలో వారి పేర్లను, అభిరుచులను, స్కూల్ పని వేళలు, టీచర్ ఎలా చదువు చెబుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆక్టివిటీని తెలివితేటలను చూసి మురిసిపోయారు. పిల్లల చేత సరదాగా వారిని ప్రోత్సహించేందుకు చదువు పట్ల ఆసక్తిని కలిగించేందుకు ఒడిస్సా లాంగ్వేజ్‌లో పాటలు పాడించుకుని ఆనందంలో తేలిపోయారు. పిల్లలకు కాసేపు సరదగా పాఠాలు కూడా బోధించారు. బాగా చదువుకోవాలని, పరిశుభ్రంగా ఉండాలని, క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆసుపత్రి వైద్యులకు సూచనలు తెలియజేశారు. పిల్లలకు చర్మాలపై తెల్ల మచ్చులు రాకుండా ఉండేందుకు ఆల్బెండప్రజోల్ మాత్రలు అందించాలని వైద్యులకు ఆదేశించారు. పిల్లల చదువుత ఆరోగ్యం పట్ల ప్రత్యే శ్రద్ధ చూపాలని నిర్వాహకులను ఆమె కోరారు. ముఖ్యంగా పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలని విద్యా సౌకర్యాలు



మెరుగుపరచాలని పిల్లలను ఇటుక బట్టీలలో పని చేయకుండా చూడాలని తహసిల్దార్, ఎంపీడీవో పాఠశాలను పరిశీలించాలని సూచించారు. అనంతరం ఆమే జగత్‌పల్లిలోని కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వీరాబాయి, ఎండివో బాలశంకర్, ఎంపీఓ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జయశ్రీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఎంఓ డాక్టర్ యాదగిరి, పెద్దగూడెం సర్పంచ్ మన్నే పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి:ఎమ్మెల్యే రవీంద్రనాయక్

చింతపల్లి,27జనవరి, ప్రభాతవార్త:
గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పాఈర్ట అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మన ఊరు, మన ప్రభుత్వం, మన పథకాలు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం బోటిమీది తండా గ్రామంలో రూ.45లక్షలు,బోటిమీది తండాలో 25లక్షల సిసిరోడ్ల పనులను , 20లక్షల రూపాయల గ్రామ పంచాయితీ భవనానికి,అభివృద్ధి పనులకుశంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి,ఎంపిడివో రాజు,పంచాయితీరాజ్ ఏఈ జీవన్‌సింగ్, ఆర్ఐ యాదయ్య, నల్లగొండజిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్,చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ నేనావత్ జ్యోతి చందర్‌నాయక్, ఉప సర్పంచ్ కిషన్ నాయక్,ఎంపిటిసి



నేనావత్ సునీత వసంత్‌నాయక్,చింతపల్లి మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు దొంతం చందశేఖర్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వింజమూరి రవి,అండేకార్,అశోక్, నట్వ గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



చింతపల్లి,27జనవరి, ప్రభాతవార్త:
చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర నగర్‌లోగల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం డిండి మండలానికి చెందిన ఎర్రారాంతండా పరిసర ప్రాంత ప్రజలు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యానాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉందని అన్నారు. స్వామివారి ఆశిస్సులతో అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కిషన్ బావోజి, పూజారి కృష్ణ బావోజి, జనరల్ సెక్రటరీ కేశ్యానాయక్, హరిలాల్, వైస్ చైర్మన్ కిషన్, కృష్ణ, సుందర్‌పాల్, శంకర్,కృష్ణ కిరణ్ నాయక్, గడిగ లింగంగౌడ్, జైపాల్ ,మొగుతల మహేష్, శ్రీను,మణి,52మంది పకీర సాథ్‌కుటుంబ సభ్యులు,భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన మందులు అందించాలి



నల్లగొండ అర్బన్,27జనవరి, ప్రభాతవార్త:
నాణ్యమైన మందులు సరసమైన ధరలకు ప్రజలకు అందించాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిరిపోలు కోరారు. శుక్రవారం పాత కలెక్టరేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసినప్రిన్స్ ఫార్మసి మెడికల్ షాప్‌ను ప్రారంభించారు. మెడికల్ షాప్‌యాజమాన్యం వినియోగదారులకు అందుబాటులో ఉండేలా సేవలు అందించాలని కోరారు.పట్టణ కేంద్రంలోని ప్రకాశంబజారులో 2వ బ్రాంచ్‌గా ఈషాపును ప్రారంభించినట్లు, 12శాతం డిస్కౌంటుతో మందులు అందించడబడతాయని , వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుముందు మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం మాజి అధ్యక్షులు అహ్మద్ సలీం, జాఫర్, జానిమియా, మహబూబ్ పాషా, నజీర్ మహ్మద్ సుల్తాన్,సలావుద్దిన్, గులా ముస్తాఫా,ఎండి జలాల్ సహీముద్దిన్,తదితరులు పాల్గొన్నారు.

## పరాహత్ బక్స్‌లస్సీ సెంటర్


నల్లగొండ కల్చరల్, ప్రభాతవార్త:
వేసవి కాలంలో పరాహత్ బక్స్‌లస్సీ తాగటం ఆరోగ్యానికి మంచిదని ముస్లీం మత పెద్ద అశ్వత్ హైమద్ ఖాన్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ప్రకాశం బజార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పరాహత్ బక్స్‌లస్సీ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఈ లస్సీలో పోషక పదార్థాలు చాలా ఉంటాయని అన్నారు.అనంతరం సాపు నిర్వాహకులు ఆయనను సన్మానించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జెడ్‌పి కోఆప్షన్ మెంబర్ మహ్మద్ సపాబైతుల్ మాల్ అధ్యక్షులు హమీవుద్దిన్,జానీ పాషా, షకీల్ పాల్గొన్నారు.

## బాలికల అవకాశాలు, హక్కులపై అవగాహన సదస్సు




మోత్కూరు, ప్రభాతవార్త :
మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం వాయిస్‌ఫర్ గర్ల్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 7,8,9 తరగతుల బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించారు. కౌమరదశలో ఉన్న విద్యార్థినిలకు సాధికరత అనే అంశాల మీద 12 రోజుల పాటు శిక్షణ తరగతులు ఇవ్వడంలో భాగంగా వెల్కమ్ టూ ప్రోగ్రాం ఇనాగిరేషన్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఈకో జెండర్, ఈక్వాలిటీ కో.ఆర్డినేటర్ నిర్మలజ్యోతి హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, పాఠశాల ప్రత్యేకాధికారిని సీ.హెచ్.యాదమ్మ, అధ్యాపక బృందం, ఉపాధ్యాయునీల బృందం, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్‌ల సమస్యలు పరిష్కరించాలి



ఆలేరు, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలోపనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్‌ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, అధ్యక్షురాలు బూర్గు స్వప్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆలేరు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట శుక్రవారం అంగన్‌వాడీ టీచర్‌లు ధర్నా నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి వారు మద్దతు తెలిపి మాట్లాడుతూ ... రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలలో బడుగుబలహీన వర్గాలకు చెందిన వారే ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. నాలుగు లేబర్‌కోర్డులను రద్దు చేయాలని, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, నష్టం కలిగించే నూతన జాతీయ విద్యావిధానం చట్టాన్ని రద్దు చేయాలని వారు అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాడ్యూటీ చెల్లించి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, టీచర్‌లకు సమానంగా అంగన్ టీచర్‌లకు వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగభద్రత, తదితర అంశాలు కల్పించాలని అన్నారు. 2018 అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనం అంగన్‌వాడీ టీచర్‌లకు రూ.1500,హెల్పర్‌లకు రూ.750, మినీ వర్కర్‌లకు 1250లు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మరో 21 అంశాలతో కూడిన డిమాండ్‌లలో ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు అనురాధ, ఉమా, శోభ, రమ, మంజుల, రజిత, శ్యామల, సునీత, భాగ్య, పుష్పలత, ఫాతిమ, లక్ష్మి, ఆలేరు ఐసీడీఎస్ క్లస్టర్ పరిధిలోని టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును విజయవంతం చేద్దాం



చింతపల్లి,27జనవరి, ప్రభాతవార్త:
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జర్పుల తండా సర్పంచ్ నిర్మలరాజు అన్నారు.శుక్రవారం మండలంలోని జర్పుల తండాలో ఏర్పాటుచేసిన కంటివెలుగు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 18సంవత్సరాలు పైబడినవారు చూపు మందగించిన వారు సత్వరమే కంటివెలుగు కేంద్రంలో పరీక్షలు చేయించుకుని ఉచిత కంటిఅద్దాలు, మందులు తీసుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ,ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి శ్రీదేవి, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ శివకుమార్, అప్తోమెటిస్ట్ ఆరోగ్యయ్య, ఆయాలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కంటి వెలుగుతో ప్రజల జీవితాలలో వెలుగు

<u>*నేరేడుచర్లటౌన్ జనవరి 27 ప్రభాతవార్త*</u>

తెలంగాణ ప్రజల జీవితాలలో వెలుగు నింపడానికే ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నారని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆమెశుక్రవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 13వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించినసందర్భంగా మాట్లాడుతూ వృద్ధులు, నిరుపేదలు, బడుగు, బలహీనవర్గాల వారు కంటి చూపుకోల్పోయి ఇతరులపై ఆధారపడుతున్నారని, కంటి చికిత్స వారికి ఆర్థిక భారమైందని గమనించిన ముఖ్యమంత్రి కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచిత పరీక్షలు నిర్వహించి నాణ్యమైన కంటి అద్దాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పున్నా నాగిని, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, బిఆర్ఎస్ నాయకులు



గంగ సైదులు, సైదిరెడ్డి, ఇస్తియాక్, కొమ్రరాజు నరేష్, చింతలచెర్వు సైదులు శ్రీకాంత్, కొమ్రరాజు వెంక ట్, ఆర్పీలు ఆకారపు అనంతలక్ష్మి, నాగమణి, ఆశావర్కర్లు సీతమ్మ, పావని,తులసి,యశోద పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### వైద్యాదికారి నాగరాజు

<u>*మోతె, జనవరి 27, ప్రభాతవార్త:*</u>



కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాదికారి నాగరాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కంటి వెలుగు కార్యక్రమం ఆయన పరిశీలించారు. ఉర్లుగొండ, మోతె గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని ప్రతి రోజు చేరుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు, మందులు, కళ్లజోళ్లు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమ, మంగళ వారాలలో క్యాంప్ ఏర్పాటు చేసిన గ్రామాలలో క్యాంపు ముగిస్తుందని, కావున కంటి పరీక్షలు చేయించుకోని వారు వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారి నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్, ఏఎన్ఎంలు పద్మకుమారి, నాగలక్ష్మి, ఆశాలు లక్ష్మి, నాగమణి, నాగలక్ష్మమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి జీపీని పరిశీలించిన జిల్లా అధికారులు

<u>*మోతె, జనవరి 27, ప్రభాతవార్త:*</u>



నేషనల్ పంచాయితీ అవార్డు ఉత్తమ గ్రామ పంచాయితీల పరిశీలనలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామపంచాయితీని జిల్లా అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈ మేరకు గ్రామంలో కలియ తిరుగుతూ పల్లె ప్రగతిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ముఖ్యంగా పల్లె ప్రకృతి వనం, వైకుంతదామం, నర్సరీ, డంపింగ్‌యార్డ్‌తో పాటు గ్రామంలో ఉన్న సీసీ రోడ్లను హరితహారం కింద నాటిన చెట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయితీ రికార్డులను అధికారుల బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ సురేస్, డిఎఫ్ఓ సతీష్ కుమార్, ఎంపీఓ హరిసింగ్ నాయక్, సర్పంచ్ రమేస్, కార్యదర్శి సతీష్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రిషియన్ డే

<u>*నేరేడుచర్లటౌన్ జనవరి 27 ప్రభాతవార్త*</u>



ధామస్ అల్వా ఎడిసన్ 1879 జనవరి 27న బల్బును కనిపెట్టి ప్రపంచానికి వెలుగు నింపినందున శుక్రవారం నేరేడుచర్లలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషియన్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధామస్‌అల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాలలువేసి జెండాను ఎగురవేసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంగాల రవీంద్రాచారి, ఉపాధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి రాంబాబు, సహాయ కార్యదర్శి వెంకటాచారి, శ్రీనివాసరెడ్డి, సైదానాయక్, పాండు, సంపత్, శ్రీను, నరేందర్, రమేష్, ఏసుపాదం, నాగేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా

### ఒకరికి తీవ్ర గాయాలు

<u>*నూతనకల్, జనవరి 27, ప్రభాతవార్త:*</u>



కారు అదుపుతప్పి బోల్తా పడి ఒకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని ఎడవెల్లి నూతనకల్ రోడ్డుపై జరిగింది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్లసింగారం నుండి నూతకల్ కు వస్తున్న కారు అతివేగంగా రావడంతో అదుపుతప్పి ఎడవెల్లి నుండి లింగంపల్లికి కాలినడకన పెళ్లికి వెళ్తున్న బయ్య లింగయ్యకు కారు తగలడంతో తీవ్ర గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు కూడా స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు.

## బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌కు సన్మానం

<u>*ఆలేరుటౌన్, జనవరి 27, ప్రభాతవార్త:*</u>





ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ఇటీవల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌గా చిరిగే శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయాన్ని తెలుసుకొని ఆలేరు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున స్థానిక రంగనాయకుల గుడి వద్ద ఉన్న మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్, తోట మల్లయ్య, బాలరాజు, ఉప్పలయ్య, మైదాం ఆంజనేయులు, పత్తి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు కిరాణ షాప్ ప్రారంభం

<u>*తిరుమలగిరి జనవరి 27 ప్రభాతవార్త*</u>

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 8వ వార్డులో దళితబంధుకింద మంజూరైన కిరాణ జనరల్‌స్టోర్స్‌లో 8వ వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయ రాములు ప్రారంభించారు. అనంతారం గ్రామానికి చెందిన కడమంచి ప్రమీల చంద్రయ్యకు మంజూరైందని,ఈ షాప్‌ను శు క్రవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులకు దళితబంధు పథకం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని, దినదినాభివృద్ధి చెంది సమాజంలో దళితులను గౌరవించేలా చేసినం దుకు ముఖ్యమ ంత్రి కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



## పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ప్రారంభం

<u>*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 27 ప్రభాతవార్త*</u>



మండలంలోని సీతారాంపురం గ్రామంలో సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు, ఎంపిటిసి వల్లభనేని విజయలక్ష్మి ఆధ్వర్య ంలో పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరి డాక్టర్ కె.వీరారెడ్డి, కె.సత్యవతి, పంచాయితీ కార్యదర్శి సుసి ్మత, సైదులు, తేజ, వెటర్నరి సిబ్బంది, ఉపసర్పంచ్ జానకిరామారావు, వార్డు మెంబర్లు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కధానాయికగా వెలుగొందిన జమున

<u>*నేరేడుచర్లటౌన్ జనవరి 27 ప్రభాతవార్త*</u>

25 సంవత్సరాలు తెలుగు, తమిళ, కన్నడ,మళయాళ, హిందీ సినిమాలతో పాటు 250 చిత్రాలలో నటించిన అ లనాటి అందాల నటి జమున కథానాయకగా వెలుగొన్నదని బిసి హక్కులసాధనసమితి రాష్ట్ర ఉపా ధ్యక్షుడు ధూళి పాల ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం నటి జమున మృతి పట్ల నివాళులర్పించిన సందర్భంగా మాట్లా డుతూ సిపిఐ అను బంధ సంఘం ప్రజానాట్యమండలిలో అనేక సంవత్సరాలుగా పనిచేసి అనేక నాటికలు, నాట కాలు ప్రదర్శించారని పేర్కొన్నారు. ప్రజా నాట్యమండలి వ్యవస్థాపకుడు డా.గరికపాటి రాజారావు పుట్టిల్లు సినిమా ద్వారా జమునను సినిమా రంగానికి పరిచయం చేశారని, సత్యభామ పాత్రకు జమున పూర్తి న్యాయం చేశారన్నా రు. అనేక అభ్యుదయ చిత్రాలలో నటించి మెపి ్పంచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి సుందరయ్య, చిలకరాజు శ్రీను, పంగ బుచ్చిబాబు, బెల్లంకొండ గోవిందు, గుడుగుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్, టివి బహుకరణ

<u>*చండూరు, జనవరి 27 ప్రభాతవార్త*</u>



మండల పరిధిలోని పుల్లెంల గ్రామానికి చెందిన బొబ్బల వెంకట్రాంరెడ్డి 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్బంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్, జీరాక్స్ మిషన్, ప్రాథమిక పాఠశాలకు ఎల్ఈడి టివిని తన తాత, బాబాయి బొబ్బల రాంరెడ్డి, రాజవర్ధన్‌ల జ్ఞాపకార్థం గ్రామ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి, మురళీమనోహర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, చంద్రయ్య, పిన్నింటి నరేందర్‌రెడ్డి, పేసర్ల హరీష్, నకిరేకంటి రఘు, ముక్కామల సైదులు, మహేష్, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మెహబూబా ఉర్సు ఉత్సవాలు

**పెన్‌పహాడ్, జనవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో భక్తులకు కులమతాలకతీతంగా కొలువుదీరిన మోహబూబా సుభానీ దర్గా ఉర్సు ఉత్సవాలు నిర్వాహకులు గోపగాని వేంకటేశం, గోపగాని హుస్సేన్, గురవయ్య, సైదులు, లక్ష్మీ నారాయణ, గోపగాని సందీప్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు మండలంతో పాటు వివిధ మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో దర్గా ప్రాంగణం భక్తులతో పోటెత్తింది. నిర్వాహకులు నేరేడుచర్ల మండలం జాన్‌పహాడ్ దర్గా నుండి గురువారం రాత్రే పవిత్ర గంధాన్ని తీసుకువచ్చి వారి ఇంటి వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అనంతరం గ్రామంలో ఊరేగింపు గంధాన్ని భక్తుల కోలాహలంతో బాజాభజంత్రీల నడుమ దర్గా వద్దకు తీసుకురావడంతో భక్తులు ఒక్కసారిగా గంధాన్ని అందుకోవడం కోసం పెద్ద తోపులాట జరిగింది. మెహబూబా సమాధిపై





పానశాల వేచి గంధాన్ని ఉంచి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అనంతరం ముజావరి షేక్ సయ్యద్ పాషా భక్తులకు పవిత్ర గ్రంథాన్ని అందించారు. అదేవిధంగా దర్గా వద్ద వెలిసిన నాగదేవతకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉర్సు సందర్భంగా తినుబండారాలు షాపులు అధిక సంఖ్యలో వెలిశాయి. వివిధ గ్రామాలకు మండలాలకు చెందిన భక్తులు వారి మొక్కులో భాగంగా యాటలను కోళ్లను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుని బంధుమిత్రులతో విందులను ఆరగించారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేస్‌రెడ్డి ఊరేగింపులో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల పోకల వెంకటేశ్వర్లు, పిన్నవి సందీప్, శపిఉల్లా, యటా ఉపేందర్, బెల్లంకొండ శ్రీరాములు, కుందూరి వెంకట్‌రెడ్డి, దరావత్ సైదా, మాజీ ఎంపీటీసీ రమేస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన డిఎంఎచ్ఓ

**పెన్‌పహాడ్, జనవరి 27, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అనాజీపురంలోని జెడ్పి పాఠశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కోటాచలం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని వారు చేసే పనిని ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య సిబ్బంది విధిగా కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హెచ్ఈఓ చంద్రశేఖర్‌రాజు, వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి పల్టీ కొట్టిన కారు ముగ్గురికి గాయాలు

**పెన్‌పహాడ్, జనవరి 27, ప్రభాతవార్త:**



అతివేగంగా వస్తున్న కారు పల్టీ కొట్టి ముగ్గరికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామశివారులోని చెరువు కట్టపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆత్మకూర్‌ఎస్ మండలం ఏపూరు గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు జాన్‌పహాడ్ ఉర్సుకు వెళ్లి వస్తుండగా తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మిడతపల్లి ముఖేష్, నవిలే సత్యమ్మ, పల్లెల వెంకన్న, నవిల రమాదేవి, నవిలె రవి ప్రయాణం చేస్తుండగా సత్తమ్మ వెంకన్న, రమాదేవిలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## వైభవంగా సయ్యద్ ఖాజా మొయినుద్దీన్ దర్గా ఉర్సు ఉత్సవాలు

**అర్వపల్లి, జనవరి 27, ప్రభాతవార్త:**




జాజిరెడ్డిగూడెం శివారులోని సయ్యద్ కాజా మొయినుద్దీన్ ఉర్సు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాల ప్రారంభం రోజే ఇక్కడ కూడా ప్రారంభం అయ్యే అనవాయితీగా వస్తుంది. హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గా నుండి గంధాన్ని తీసుకువచ్చి ఇక్కడ బాబాకు సమర్పించారు. గందం, దటీలు సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ చిన్న దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో దర్మకర్తలు వెకన్న శ్రీకాంత్‌రెడ్డి, సాయి, నికిల్, మదుకర్‌రెడ్డి, మజావర్ ఎండీ హాబీల్, ఎస్‌కె జానీ, ఫజల్, ముజీబ్, రబ్బానీ, బషీద్, బక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి హైస్కూల్‌కు రూ. 50,000ల జరిమానా

**రాజాపేట, జనవరి 27, ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుండి అధికంగా పరీక్ష పీజు వసూలు చేసిన మాంటిస్సోరి హైస్కూల్ రాజాపేట యాజమాన్యంపై జిల్లా విద్యాశాఖాదికారి నారాయణరెడ్డి రూ. 50,000 ల జరిమానా విధించారు. శుక్రవారం ఆయన తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రాజాపేట మండల కేంద్రంలోని మాంటిస్సోరి హైస్కూల్ యాజమాన్యం 10వ తరగతి విద్యార్థులు ఒక్కొక్కరి నుండి పరీక్ష ఫీజు రుసుము రూ.125 బదులుగా రూ.1200 వసూలు చేయడంతో తేదీ 19 డిసెంబర్ 2022 నాడు మాంటిస్సోరీ హైస్కూల్ రాజాపేటపై వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసింది. ఈ విషయపై మండల విద్యాశాఖ అధికారి రాజాపేట, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం జడ్పిహెచ్ఎస్ రాజాపేట విచారణలో నిజమని తేలడంతో పాఠశాలపై యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి రూ. 50,000 ల జరిమానా విధించారు. అంతే కాకుండా అధికంగా చెల్లించిన పీజును విద్యార్థులకు తిరిగి చెల్లించాలని ఆదేశించారు. జరిమానా చెల్లించని పక్షంలో పాఠశాల గుర్తింపు రద్దు చేస్తామని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే చిరుమర్తి


**కట్టంగూర్, జనవరి 27 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలపాలిట వరమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని భాస్కర్లబాయి గ్రామానికి చెందిన చింతపల్లి కవితకు సీఎం సహాయనిధి నుంచి విడుదలైన రూ.16 వేల చెక్కును, పిట్టంపల్లి గ్రామానికి చెందిన రొయ్య ఏడుకొండలు రూ.60 వేల చెక్కును, క్షిర నవనీత రూ. 14 వేలు,బొప్పని సాయి గారికి రూ.14 వేల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిరుమర్తి చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకాన్ని అర్హులైనల వారు సద్వినియోగం చేసుకోవాల్సిందగి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, నకిరేకల్ ఎఎంసి వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడసు కోటిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు బాబు, కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష, సర్పంచి చిన్నపాక పరశురాములు, పనస సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డె ఎ.సి.సైదిరెడ్డి, గాదెపాక కన్నయ్య, పులిగిల్ల వెంకన్న పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్


**మద్దిరాల, జనవరి 27, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ సర్పంచ్ అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి కుమారిడి వివాహం సూర్యాపేట పట్టణంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్లో వివాహ వేడుకలను తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రజాక్, సర్పంచుల పోరం అధ్యక్షులు కుందూరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల పరిధిలోని గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పైలట్ అవార్డు గ్రహీత వల్లాల సత్యనారాయణ

**అర్వపల్లి, జనవరి 27, ప్రభాతవార్త:**



జాజిరెడ్డిగూడెం మండలం 108లో పనిచేస్తున్న పైలెట్ జాజారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వల్లాల సత్యనారాయణ, కాసోజు శంకర్‌లకు ఉత్తమ పైలట్ అవార్డులను గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అందజేశారు. ఈ అవార్డులను ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎస్‌డి నసీరుద్దీన్, సూర్యాపేట జిల్లా మేనేజర్ సోమేశ్వర్ నగరిల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. 108లో ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ పైలట్ అవార్డులను అందజేశారు. ఇప్పటివరకు వల్లాల సత్యనారాయణకు 5, కాసోజు శంకర్‌కు ఉత్తమ పైలట్ అవార్డులు అందుకున్నారు.

## న్యూట్రిషన్ తోనే ఆరోగ్యం

**అర్వపల్లి, జనవరి 27, ప్రభాతవార్త:**



ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు న్యూట్రిషన్ తీసుకోవాలని ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్ కోరారు. శుక్రవారం అర్వపల్లిలో సాయి వైశాలి న్యూట్రిషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చినపాక మణిరత్నం, గండమల్ల ఎల్లయ్య, వేణు, సుధాకర్, నాగు, విజలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు , ఆర్‌డిఓ జయచంద్ర రెడ్డిలతో కలిసి పరిశీలించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులు, సిబ్బంది చూసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు.

## మహిషాసుర మర్ధిని విగ్రహ పున:ప్రతిష్ట

అడవిదేవులపల్లి,27జనవరి, ప్రభాతవార్త:



అడవిదేవులపల్లి గ్రామ దేవతగా , భక్తులపాలిట కొంగు బంగారంశ్రీ సవ్యంభు మహిసాసుర మర్ధిని అమ్మవారి పున:ప్రతిష్ట ,ఆలయ పున: నిర్మాణ మహాకుంకు మాభిషేక మహోత్సవం తోపాటు, ముత్యాలమ్మ, అంకాలమ్మ అమ్మవార్ల ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం ఉదయం నుండి శుక్రవారం వరకు సప్తాహ్నిక దీక్షగా శత చండీయాగ రుద్ర యాగ సహితంగా శ్రీశ్రీశ్రీ జగదుర్గువులు ఆదిశంకరాచార్య శ్రీమూలమ్నాయ సర్వదా పీఠాదీశ్వర్లు శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి పీఠాధీశ్వర్లు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారి దివ్య ఆశిస్సులతో బ్రహ్మశ్రీ వేదమూర్తులు జక్కి కృష్ణవర్ధని ఆచార్యత్వంలో పంచకుండి విధానముగా ఉన్న ప్రతిష్ట కార్యక్రమములు జరుగుటకు దైవజ్ఞులచే నిశ్చయించబడినదని అడవిదేవులపల్లి శ్రీ మహిషాసురమర్ధిని అమ్మవారి ఆలయ నిర్వహణ కమిటి తెలిపారు. అదేవిధంగా 3వ తారీఖు విగ్రహ ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమం ,4వ తేదీన అమ్మవారికి బోనాలు సమర్పించబడతాయి.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోగరి రామకృష్ణ

నల్లగొండ అర్బన్,27జనవరి, ప్రభాతవార్త:



నల్లగొండ మండలం దీపకుంట గ్రామానికి చెందిన బోగరి రామకృష్ణ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులు అయ్యారు.మాల మహానాడు జిల్లా అధ్యక్షలు చింతపల్లి బాలకృష్ణ బోగరి రామకృష్ణను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోగరి రామకృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, జిల్లా రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాల,ఉపాధ్యక్షులు ఎన్నమల్ల అనిల్ కు ధన్యవాదాలు తెలిపారు.మాలమహానాడు పటిష్టతకోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్నమల్ల అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి కామల్ల నరేష్,వల్కి యోగేష్, రొయ్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల ఫామ్ పరిశీలన

త్రిపురారం, జనవరి 27 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని మర్ల ఆగ్రోసరీ వ్రైసెస్ అధ్వర్యంలో ఏరా ్పటు చేసిన గొర్రెల ఫామ్‌ను శుక్రవారం రెడీ ్డస్ల్యాబరేటరీస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రా రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫామ్ నిర్వాహకులు మర్ల అనిల్‌కుమార్‌రెడ్డిని గొర్రెల పెంపకం నిర్వహణ, మార్కెటింగ్, స్వయం ఉపాధి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన సాధించుకోవడంతో పాటు పలువురికి ఉపాధి కల్పించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ ఆఫీసర్ శరత్‌చంద్రారెడ్డి , సర్పంచ్ కలగాని శ్రావణ్ నరేందర్,ఎఎంసి డైరెక్టర్ తిక్క గనబోయిన నాగరాజుయాదవ్, మర్ల అజిద్‌రెడ్డి పాల్గొన్నారు.

## పుష్పాలకు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం

కోదాడ రూరల్, జనవరి 27 ప్రభాతవార్త



సాహిత్య సంద్రంలో బాల సాహిత్యం ఒక ప్రత్యేక ఘట్టం. కాగా బాల సాహిత్యంతోనే సమాజంలో సాహిత్య అభివృద్ధికి పునాదులు పడతాయని భావించి కోదాడకు చెందిన రచయిత పుప్పాల కృష్ణమూర్తి బాల సాహిత్యంపై అక్షర సమరం ప్రారంభించారు. గత మూడు దశాబ్దాలుగా ఆయన చేస్తున్న సాహితీ సమయంలో 17 గ్రంథాలు రచించగా 15 గ్రంథాలు బాల సాహిత్యానికి చెందిన కావడం గమనార్హం. కాగా 2019లో పుప్పాల రాసిన వెన్నెల వాకిలి బాలల కథల సంపుటికి తెలుగు విశ్వవిద్యాలయం 2020 సంవత్సరానికి గాను బాలల సాహిత్య పురస్కారానికి పుప్పాలను ఎంపిక చేసింది. ఈ పురస్కారం కింద ఆయనకు రూ. 20116, ప్రశంసా పత్రం. విశ్వవిద్యాలయ జ్ఞాపికను అందజేయనున్నారు. ఆయనకు 2016లో ఇదే విశ్వ విద్యాలయం కీర్తి పురస్కా రాన్ని సైతం అంద జేసింది. నారంశెట్టి బాల సాహిత్య పురస్కారం, విజయాభవ ట్రస్టు నుండి ఎపిజె అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు అనేక పుర స్కారాలు అందు కున్నారు. తెలుగు విశ్వవిద్యాలయం ఆయన సాహిత్య సేవను గుర్తించి సాహిత్య పురస్కారం అందజేస్తున్న సందర్భంగా కోదాడ రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, మంత్రిప్రగడ భరతారావు, కార్యదర్శి మంగయ్య, కోశాధికారి శేకు శ్రీనివాసరావు తదితరులు పుప్పాల కృష్ణమూర్తిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ప్రోటోకాల్ నిర్వహణపై ఎమ్మెల్యే అసహనం

త్రిపురారం, జనవరి 27 ప్రభాతవార్త

స్థానిక అదర్శ పాఠశాలలో మండల పరిషత్ నిధులతో నిర్మించిన వంట గది ప్రారంభోత్సవంలో స్థానికాధి కారులు నిబంధనలు పాటించలేదని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పాఠ శాల ప్రిన్సిపాల్ బూర్సు నిర్మలపై అస హనం వ్యక్తం చేశారు. ఆ మేరకు స్థానిక వంటగది ప్రారంభోత్సవ శిలాఫలకంలో ప్రారంభకుల పేరు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించి మెను ప్రకారంగా విద్యార్థులకు సరైన భోజనం అందించాలన్నారు.

## క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతకం కాదు

### డాక్టర్ పుల్లారావు

నల్లగొండ అర్బన్,27జనవరి, ప్రభాతవార్త:



క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతం కాదని ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు అన్నారు.శుక్రవారం పట్టణంలోనిఆ వారి ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పీపుల్ సేవింగ్ పీపుల్ అధ్యక్షులు వెంకటేశ్వర్ మాట్లాడుతూ 12సంవత్సరాల క్రితం ఆమెరికాలో ఈ సంస్థ స్థాపించామని మనిషికి మనిషి తోడు ఉంటేనే మానవాభివృద్ధి సాధ్యమని, సంఘం ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అనేక అవగాహన కార్యక్ర మాలు నిర్వహించామని,తమ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 15బ్రాంచ్‌లు ఉన్నాయని తెలిపారు. బ్లడ్ క్యాన్సర్ వచ్చినవారిని కాపాడ టానికి తోటివారు ప్రయత్నం చేయాలని, ఆరోగ్యంగా ఉన్నవారు రక్తంలోని స్టీమ్సెల్ పదార్థాన్ని డొనేట్ చేయడం ద్వారా బ్లడ్ క్యాన్సర్ వచ్చిన వారిని కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత రాణి, పీపుల్ సేవింగ్ పీపుల్ సభ్యులు అర్జున్ నిరునోముల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్‌బి ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

అడవిదేవులపల్లి,27జనవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఉల్సాయిపాలెం గ్రామంలో 145 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి,ఫారెస్ట్ , రెవన్యూ సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు.,అనంతరం కలెక్టర్ ప్రభుత్వ భూములకు సంబందించిన వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉల్సాయి పాలెంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు సంబందించిన ప్రభుత్వ భూములకు సర్వే జరిపి వాసత్వంగా కబ్జాలో ఉన్నవారికి పట్టాలిస్తామని, మొదటగా ఉల్సాయపల్లి గ్రామంలో ప్రారంభించామని, ఇది పూర్తి కాగానే అడవిదేవులపల్లి మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఏవో రాధ, డిఐ బాలాజి నాయక్, ఇన్చార్జ్ తహసీల్దార్ రఘు, ఎంపిడివో షరీఫ్,ఎంపిపి బాలాజి నాయక్, జెడ్‌పిటిసి కుర్ర సేవ్యానాయక్, సర్పంచ్ రమావత్ ప్రియాంక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ బాలు నాయక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, రాపోలు రవి, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ జంటకు రక్షణ కల్పించాలి

నల్లగొండ అర్బన్,27జనవరి, ప్రభాతవార్త:



ప్రేమించి పెళ్లి చేసుకున్నతమకు తల్లిదండ్రులనుండి రక్షణ కల్పించాలని ఓ ప్రేమ జంట డిఎస్పీకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. నార్కెట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన నాగరాజు అనే యువకుడు హైదరాబాద్ ఎల్బీనగర్‌కు చెందిన కురుపతి కృష్ణప్రియను గత 8 సంవత్సరాలుగా ప్రేమించు కుని, గురువారం గోపలాయిపల్లి గుట్టపై దైవ సన్నిధిలో వివాహం చేసుకున్నారు. ఈ వివాహం అమ్మాయి తల్లిదండ్రులకు ఇష్టం లేదని, వారినుండి తమకు ప్రాణభయం ఉందని, భర్త తల్లిదండ్రులకు, తమకు హాని తలపెట్టకుండా రక్షణ కల్పించాలని డిఎస్పీని కోరారు.

## నూతన ఎస్ఐగా వాస ప్రవీణ్‌కుమార్

తిప్పర్తి ,27జనవరి, ప్రభాతవార్త:



తిప్పర్తి నూతన ఎస్ఐగా వాస ప్రవీణ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ విఆర్‌వో విధులు నిర్వహించిన ఆయన తిప్పర్తి ఎస్ఐగా నియమితులయ్యారు. ఎస్ఐగా ఉన్న ఎం. సత్యనారాయణ నల్లగొండ విఆర్‌వోకు బదిలీ అవుతున్న సందర్భంగాఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న వాస ప్రవీణ్‌కుమార్‌కు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి విజయలక్ష్మి లింగారావు మాట్లాడుతూ మండలంలో గత విధులు నిర్వహిస్తున్న ఎం.సత్యనారాయణ మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలతో మమేకం అవుతూ, వారి మన్ననలు పొందారని అన్నారు. అదేవిధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ప్రజల మన్ననలు పొందాలని వారు అన్నారు.

## కటికం నియామకం పట్ల పలువురు హర్షం

త్రిపురారం, జనవరి 27 ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన బిజెపి జిల్లా కార్యదర్శి కటికం మల్లిఖార్జున్‌ను పార్లమెంట్ ఐటి, సామాజిక మాధ్యం కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎ.వెంకటరమణ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పార్టీ పటిష్టతకు ఐటి, సామాజిక మాధ్యమాలను విరివిగా వినియోగించుకొని పార్టీ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. ఆయన నియామకం పట్ల పార్టీ మండల అధ్యక్షులు యాదగిరిగౌడ్, నవ్య, నరసింహాచారి, హరీష్‌లు హర్షం వ్యక్తంచేశారు.

# నూరు శాతం స్వచ్ఛగ్రామ పురస్కారం

**నార్కట్‌పల్లి జనవరి 27 ప్రభాతవార్త**

ఇష్టదైవమైన శ్రీపార్వతీ జడల రామలింగేశ్వరుని కృప, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డిల ఆశీస్సులతో చెర్వుగట్టు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ అన్నారు. బ్రహ్మోత్సవాలకు వేలాదిగా తరలివచ్చే భక్తజనులకు మెరుగైన సేవలందించేందుకు పంచాయితీ సిబ్బందిని అప్రమత్తం చేశామని ఆయన అన్నారు.



తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతూ జిల్లాలో రెండో యాదగిరిగా, తెలంగాణ శ్రీశైలంగా భాసి ల్లుతున్న చెర్వు గట్టు క్షేత్రానికి వచ్చే భక్తులను దృషి ్టలో ఉంచుకుని నీటి కొరత, పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చర్యలు తీసుకున్నామన్నారు.పారిశుద్ధ్యం కొరకు లక్షల వ్యయంతో ట్రాక్టర్ కొని చెత్తను వీధులలో పారేయకుండా డంపింగ్ యార్డులకు తరలించేందుకు ఏర్పాట్లు చేశామని, గ్రామంలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా సాగర్ నీటిని అందించేందుకు కుళాయిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి వీధిలో వీధి లైట్లు, సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయిస్తున్నామని మిగితా వాటిని త్వరలోనే పూర్తి చేస్తామని ,గట్టుపై మరియు గ్రామంలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా కోసం సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశామని అన్నారు.కేసీఆర్ తలపెట్టిన హరిత తెలంగాణ



కార్యక్రమంలో భాగంగా చెరు ్వగట్టు గ్రామంలో ప్రభుత్వ నర్సరీని ఏర్పాటు చేసి చెట్ల పెంపకంలో రైతులకు ప్రత్యేక శ్రద్ధ కలిగేలా అవగాహన కల్పిస్తున్నారు. సేద్యంలో తలెత్తే సమస్యలను అధిగ మించి సుస్థిర వ్యవసా యాన్ని చేపటట్టడానికి రైతులకు అవగాహన కల్పిస్తూ రైతు సంఘాలను ఏర్పాటు చేయ డంలో చెర్వుగట్టు ముం దుంది. ప్రభుత్వ పథకాలైన ఆహార భద్రతా, ఆసరా పింఛన్లను గ్రామంలోని ఆర్హులందరికి అందేలా పూర్తి శ్రద్ధ తీసుకు న్నామని, స్వయం ప్రతిపత్తితో గ్రామాభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా గురి్తంపు సాధించి ప్రభుత్వం నుండి అవార్డును కూడా అందుకు న్నామని తెలిపారు. ఇవే కాకుండా మరెన్నో అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు, ప్రణా ళికలు చేస్తున్నామని తెలిపారు.అంతే కాకుండా ఇజిఎస్ క్రింద నూరు శాతం మరుగు దొడ్లు ఉన్న గ్రామంగా తీర్చి దిద్దామని అన్నారు. సుమారు ముప్పై లక్షలతో షాపింగ్ కాంపెక్స్ నిర్మాణంచేపట్టడానికి ప్రణా ళికలు రూపొందించి అందులో భాగంగా 18 లక్షల రూపాయల విలువ చేసే షాపింగ్



**స్వామి అమ్మవార్ల కృప, ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి పరుస్తున్నాం**
**ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి అన్ని అభివృద్ధి పథాకలను అమలు పరుస్తున్నాము**
**చెర్వుగట్టు సర్పంచ్ మల్గ బాలకృష్ణ**

కాంప్లెక్స్‌ను నిర్మించి ప్రారంభి ంచామని , నీటి వసతి కొరకు 5 లక్షలతో మెయిన్ వాల్స్,మెటర్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. దోమల నివారణకు 80 వేల రూపా యలతో ఫాగింగ్ మెషిన్‌ని కూడా కొనుగోలు చేసి వాడు తున్నట్లు తెలిపారు.అన్ని వీధులలో సిసి రోడ్లను వేయించా మని, అంతే కాకుండా ఎస్సీ,బిసి కమ్యునీటి హాలుల నిర్మాణం కూడా పూర్తి చేశారు. శుద్ధమైన త్రాగు నీరందించడమే లక్ష్యంగా వాటర్ ప్లాంట్, చెత్తను తరలించడానికి ఆటోలను కొనుగోలు చేసి గ్రామా భివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెర్వుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలు, ఆమావాస్య జాతరలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించు కుని తరించాలని కోరారు.ఆ స్వామి కృపతో , గ్రామ ప్రజలు, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు, అన్ని పార్టీల నాయకుల సహకారంతో మరిన్ని వసుతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.

# పిల్లల భవిష్యత్తు కోసం కోర్టును ఆశ్రయిస్తాం

**నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో గల కామినేని మెడికల్ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 21న నిర్వహించనున్న పరీక్షలకు సంబందించి ఫీజులు చెల్లించాలని సూచించడంతో గురువారం రాత్రి నుండి ఫీజు కట్టడానికి ఆన్‌లైన్ చెల్లింపులు ప్రారంభం కాగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు దిమ్మతిరిగే షాక్ తగిలింది. విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం నాలుగవ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థులకు కనీసం 75 శాతం హాజరు ఉంటేనే ఫీజులు చెల్లించగలరు కానీ వెబ్‌సైట్‌లో కళాశాలకు చెందినన దాదాపు 150 మంది విద్యార్థులకు కనీస హజరుశాతం లేక ఫీజులు చెల్లించి పరీక్షలు వ్రాసే అవకాశం లేకుండా యాజమాన్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.మొత్తం నాలుగు సబ్జెక్టులకు గాను కొందరు విద్యార్థులు 4,3,2,1,0 సబ్జెక్టుల పరీక్షలు వ్రాయడానికే అవకాశం కల్పిస్తూ విద్యార్థుల వివరాలను అప్డేట్ చేశారని, దీనితో కళాశాల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, వారి తల్లిదండ్రులు శుక్రవారం విలేకరలుతో అన్నారు. ఉదయం నుండి కళాశాల ముందు నిరసిస్తూ బైఠా యించినా యాజమాన్యం నుండి ఎటువంటి స్పందన లేకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ విద్యార్థికి ఎంత హాజరు శాతం ఉన్నదో నివేదిక ఇవ్వమని అడిగినా వారి నుండి సమాధానం రాలేదని, దీని వల్ల విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని వాపో యారు.యాజమాన్యం తీరు మారకపోతే కోర్టును ఆశ్రయిస్తామని విద్యార్థుల



తల్లిదండ్రులు హెచ్చరించారు.గత సంవత్సరం నవంబర్‌లో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు హాజరు శాతంపై కౌన్సిలింగ్ నిర్వహించినప్పటి నుండి ఎవరూ కూడా గైర్హాజరు కాలేదని దానికి పరిగణలోకి తీసుకున్నా 80 శాతం అటెండెన్స్ ఉంటు ందని అన్నారు.ప్రభుత్వం దృష్టికి తసుకు వెళ్ళి తమ పిలల్లకు న్యాయం జరిగేలా చూడాలని వారు విన్నవించుకున్నారు.

# ఉత్సవాలకు తరలిరండి

**నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త**

ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 2 వరకు స్వామి అమ్మవార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని, ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అధ్యక్షతన రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మరియు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య ల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు ప్రారంభవుతున్న నేపధ్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, శివ భక్తులు అందరూ ఉత్సవాలలో పాల్గొని స్వామి వారి కపకు పాత్రులు కావాలని ఆయన కార్యనిర్వహణాధికారి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి

**కేతేపల్లి,27జనవరి,ప్రభాతవార్త:**

మండలానికి చెందిన 56మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల కోసం ఆలోచించిన నాయకుడు కెసిఆర్అని , ప్రతి కుటుంబానికి తోడ్పాటు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేఅన్నారు. కెసిఆర్ పాలనలో భూములకు డిమాండ్‌తోపాటు రైతులకు గౌరవం పెరిగిందన్నారు. ఇనుపాముల దేవాలయాన్ని మరో చెర్వుగట్టు పుణ్య క్షేత్రంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. పార్తఇ పచ్చల సోమలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి 5కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. గుట్టపైకి వెళ్లే రహదారి నిర్మాణానికి మరో 1.50 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే తెలిపారు.

# అర్హత లేని వారికి ఇండ్ల పంపిణీ చేశారు

**నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో పేదలకొరకు నిర్మించిన డబల్ బెడ్‌రూం ఇండ్లను అర్హతలేని వారికి ప ంపిణీ చేశారని, అర్హతఉన్నవారికి ఇవ్వకుండా లేని వారికి మంజూరు చేయడంపై విచారణ జరిపి అర్హులందరికీ ఇండ్ల పట్టాలను అందించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య స్థానిక తహశిల్దార్ మురళి మొహన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.అర్హులందరికీ న్యాయం జరిగేదాకా ఊరుకోమని ఈ సందర్భంగా ఆయన అన్నారు.వినతి పత్రం అందించిన వారిలో బాధితులు దండుగుల వెంకట్, శ్రీపతి వెంకటేశ్, చిలుకూరు బక్కమ్మ, వసంత,భాషపాక స్వప్న, మూలమీది రవి, జిల్లా వీరస్వామి, బొంబాయి సత్తయ్య,చిలుకూరి లక్ష్మమ్మ,భాషపాక వెంటమ్మ, యశోద,సింగారపు సతీష్,యాదమ్మ, శ్రీపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషన్ల జెండాను ఎగురవేస్తున్న సంఘం నాయకులు

## ఘనంగా ఎలక్ట్రీషన్ల దినోత్సవం

**నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ యునియన్ అధ్యక్షుడు మర్రి యాదగిరి అధ్యక్షతన ఎలక్ట్రీషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా యూనియన్ సహాయ కార్యదర్శి పర్నే శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయి ఓల్డ్ పొలిస్ కాంప్లెక్స్ ప్రైవేటు ఎలక్ట్రీషన్ వర్కర్స్ యునియన్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.ప్రపంచానికి వెలుగునిచ్చిన మహనీయుడు థామస్ ఆల్వా ఎడిసన్ అని అన్నారు.విద్యుత్ బల్బుతో పాటు ఎన్నో వస్తువులు కనిపెట్టి మానవాళి మహోపకారం చేసిన పరిశోధకుడు ఎడిసన్ అని అన్నారు.ప్రపంచంలో ఎలక్ట్రీషన్ పని ఎంతో గౌరవమైన వృత్తి అని, అటువంటి ఉన్నమైన వృత్తిలో ఉన్న వారికి సరైన గౌరవం లభించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు మర్రి యాదగిరి మాట్లాడుతూ ఎలక్రీషన్లందరూ పూర్తి భద్రతతో జాగ్రత్తలు వహించి తమ కుటుంబాలకు రక్షణగా ఉండాలని కోరారు. వర్కర్స్ అందరూ ఐక్యంగా ఉంటూ కలిసి నడిచి పనిలో నైపుణ్యం సాధించాలని కోరారు.అనంతరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అక్షర అనాధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు.ఈ కార ్యరకమంలో గౌరవ అధ్యక్షుడు బోడ వెంకన్న, దశరథ, రవి, బట్టపోతుల అజయ్, దబ్బేటి కనకారావు, కొప్పు అంజన్, శ్రవణ్, శివశంకర్, సంజీవ రెడ్డి, చందు, మండల ఎలక్ట్రీషన్లు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు ఆహ్వానం

**నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



ఈ నెల 28 నుండి వైభవంగా నిర్వహించనున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షికబ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని చెర్వుగట్టు దేవస్థాన ధర్మకర్తల మండలి మాజి చైర్మన్ మేకల అరుణ రాజిరెడ్డి, చెర్వుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డిలకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్, ఆలయ అర్చకులతో కలిసి మర్యాద పూర్వకంగా ఆహ్వానపత్రికను అందజేశారు.కార్యక్రమంలో మాజి డైరెక్టర్లు పసునూరి శ్రీనివాస్, మారుపాకల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రీషియన్ డే వేడుకలు

చిట్యాల, జనవరి 27 (ప్రభాతవార్త)



థామస్ ఆల్వా ఎడిసన్ విద్యుత్ బల్బును కనిపెట్టిన రోజును పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రీషియన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానికంగా మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జెండాను సంఘ బాధ్యులు ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ సభ్యులు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు ఖమ్మంపాటి నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి, మండల గౌరవ అధ్యక్షుడు బెల్లి యాదయ్య, గౌరవ సలహాదారులు ఆరూరి సత్తయ్య, చంద్రం, దేశపాక యాదగిరి, ఉయ్యాల శివ, నీలకంఠం, కడారి వెంకన్న, జడల మహేష్, గోకుల సతీష్‌రెడ్డి, దర్శ, తుకారాం, ఉయ్యాల యాదగిరి, గంజి శ్రీనివాసులు, గుడిసె లక్ష్మీనారాయణ, వెంకటేశం, అశోక్, లింగ స్వామి, మహేష్, జంగయ్య, సైదులు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురి కావద్దు

చిట్యాల, జనవరి 27 (ప్రభాతవార్త)



బిజెపి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను అధ్యక్షతన శుక్రవారం పట్టణంలోని విజెఎస్ గార్డెన్‌లో ప్రధాని మోదీ విద్యార్థుల కోసం నిర్వహించిన పరీక్షా పే చర్చా కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్యగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు చదువుపై ఉండే ఒత్తిడి, పరీక్ష రాసే విధానం గురించి వివరించారు. విద్యార్థులు ఏ విధంగా రాబోయే రోజుల్లో ఉన్నత స్థానాల్లో ఎదిగే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన పోటీని నిర్వహించారు. 200 మంది విద్యార్థులు వ్యాసరచనలో పాల్గొనగా పాల్గొన్న విద్యార్థులందరికీ నోట్ పుస్తకం, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శేపూరి రవీందర్, మైల నర్సింహ, గోలి ప్రభాకర్, మాస శ్రీనివాస్, గంజి గోవర్ధన్, మహాలింగం, కొళ్ల స్వామి, పల్లపు బుద్ధుడు, లింగస్వామి, ఇమ్మడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల పంపిణీ

చిట్యాల, జనవరి 27 (ప్రభాతవార్త)



ఈ నెల 3న నిర్వహించిన సిపిఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన టీమ్‌లకు శుక్రవారం స్థానిక విజెఎస్ గార్డెన్స్‌లో భువనగిరి మాజీ ఎంపి, బిజెపి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ శేపూరి రవీందర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, బిజెపి నియోజకవర్గ ఇంచార్జి మైల నర్సింహ, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మహాలింగం, జిల్లా కార్యవర్గ సభ్యులు కొళ్ల స్వామి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, నాయకులు అక్కినేపల్లి సైదులు, జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు, విష్ణు, రాహుల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటి జమునకు ఘన నివాళులు

చిట్యాల, జనవరి 27 (ప్రభాతవార్త)

ప్రముఖ సీనియర్ సినీ నటి, బహుభాషా చిత్ర కథానాయకురాలు, 150కు పైగా తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషా చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించిన జమునకు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున ఘనంగా నివాళులు అర్పించారు. 1980లో కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంట్ సభ్యురాలిగా గెలిచి ప్రజలకు ఎంతో సేవ చేసిన జమున ఆకస్మిక మరణం ఎంతో కలచివేసిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తేరటపల్లి హనుమంతు, వనపర్తి వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ అధ్యక్షుడు పొద్దుటూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి ఉమాశంకర్,



కనకదుర్గ దేవాలయం చైర్మన్ శీల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి బెలిదె సత్యనారాయణ, మండల యువజన సంఘం అధ్యక్షుడు కలకుంట్ల రవి, యూత్ ఉపాధ్యక్షుడు పోలా నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థి శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం

చిట్యాల రూరల్, జనవరి 27 (ప్రభాతవార్త)

మండలంలోని ఎలికట్టె గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 2006-07 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి మూడుదుడ్ల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఆవరణలో శుక్రవారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోలి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభకు ఆఆ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు కుకుడాల గోవర్ధన్, ఎంపిటిసి గొలనుకొండ దశరథలు హాజరై చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీనివాస్ మెడికల్ రిప్రజంటేటివ్‌గా పనిచేస్తూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటన్నారు. అతనికి ఇద్దరు కుమార్తెలు చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే మృతి చెందడం బాధాకరమన్నారు. వారి



కుటుంబానికి తోటి విద్యార్థులు, స్నేహితులు, గ్రామ పెద్దలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మూడుదుడ్ల అశోక్‌కుమార్, రామ కృష్ణ, వేణు, మాదగోని శ్రీనివాస్, గొలనుకొండ విజయ్‌కుమార్, కొండకొంది వేణుగోపాల్‌రెడ్డి, భాస్కర్, శ్రీధర్, గ్రామ పెద్దలు నాగార్జున, యాదగిరి, సోమనబోయిన సంజీవ, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, వెంకట నర్సింహా చారి, రాంభూపాల్, వెంకన్న, రవి, సిలివేరు నర్సింహ పాల్గొన్నారు.

## అంగన్‌వాడి సమస్యలను పరిష్కరించాలి

రామన్నపేట, జనవరి27 (ప్రభాతవార్త)

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా అన్నారు. అంగన్‌వాడి టీచర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా శుక్రవారం రామన్నపేట ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్‌వాడి ఉద్యోగులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సిడిపిఒకు వినతిపత్రం అందించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 70వేల మంది అంగన్‌వాడి ఉద్యోగులు పనిచేస్తుంటే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా కనీస వేతనాలు



చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. 1972 గ్రాట్యుటీ చట్టం అమలు చేయాలని 2022 మే నెలలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. దీని మూలంగా వయసుపైబడిన వారందరికి తీవ్రనష్టం జరుగుతుంది 2017 నుండి టిఎడిఎ ఇంచార్జి అలవెన్సులు చెల్లించడం లేదన్నారు. టీచర్లతో పాటుగా సమాన గౌరవవేతనం ఇవ్వాలన్నారు. అంగన్‌వాడి ఉద్యోగులకు హెల్త్‌కార్డు అందించి వేతనంతో కూడిన మెడికల్ సెలవులు మంజూరు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే మార్చి మొదటివారంలో సమ్మె చేపడతామన్నారు. ధర్నా చేస్తున్న టీచర్లకు మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్, పల్లివాడ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఉద్యోగులు ఎస్ వాణి, కె.సునిత, కె.అరుణ ఐలమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

చిట్యాల, జనవరి 27 (ప్రభాతవార్త)



స్థానిక పురపాలక సంఘాన్ని శుక్రవారం జిల్లా పీడీ శ్రీపాద రామేశ్వర్ సందర్శించారు. ముందుగా మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని వైద్యాధికారి కిరణ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం టిఎంసి సరితతో కలిసి రిసోర్స్‌పర్సన్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్ట్రీట్ వెండర్ లోన్‌లు, బ్యాంకుల వారీగా లక్ష్యాలను చేరుకోవాలని నిర్దేశించారు. స్త్రీ నిధి రుణాలను ఇప్పిస్తూ వాటిని నూరు శాతం రికవరీ చేయాలని, మెప్మా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌పిలు పాపయ్య, సైదులు, నర్సిరెడ్డి, సరిత, సుజాత, ఫర్వీన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

తుంగతుర్తి, జనవరి 27, (ప్రభాతవార్త):

న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తారని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నేడు న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంతో పాటు న్యాయవాదుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐపిఎల్ జిల్లా నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, మురళి న్యాయవాదులు జిల్లా కుమారస్వామి, తాళ్లపల్లి సత్యనారాయణ, కుంభం రణధీర్, హరిచరణ్, గుగులోతు రాజారాం, ప్రతాప్, సతీష్, అనిల్, నాగరాజు, రవికుమార్, మహేస్ తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రీయ వ్యవసాయమే సుస్థిర ప్రత్యామ్నాయం

*మునుగోడు, జనవరి 27 ప్రభాతవార్త*

వ్యవసాయ పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సే ంద్రీయ వ్యవ సాయమే సుస్థిర ప్రత్యామ్నాయంగా పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సుధగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కేంద్రంలోని గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫామ్ సంస్థ క్యాలెండర్‌ను వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్‌యాదవ్‌తో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో 70 శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. చాలా కాలం వరుకు వ్యవసాయం సేంద్రీయ పద్ధతిలోనే జరిగిందని, కాలక్రమేణా పెరుగుతున్న జనాభా అవస రాలకనుగుణంగా ఆహార ధాన్యాల ఉత్పత్తికై స్వల్పకాలిక రకాలు, హైబ్రిడ్ వంగడాలు, రసాయన ఎరువులు, కలుపు మందులు, పురుగు మందులు, హరితవిప్లవ ఫలాలుగా వచ్చా యన్నారు. పంటల దిగుబడి పెంచడానికి రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకం తప్పనిసరి అయిందన్నారు. ఈ క్రమంలో మన దేశపు సంప్రదాయ వ్యవసాయం తన ఉనికిని కోల్పోతుందన్నారు. మానవాళికి



ఇంతకుమునుపెన్నడూ తెలియని కొత్త ఆరోగ్య సమస్యలు తలెత్తి మానవ మనుగడకే పెను ముప్పుగా మారిందని, వ్యవసాయం కొనసాగేది భూమి పునరుత్పత్తి శక్తిపై ఈ రసాయనాలతో కాలక్రమేణా భూమి పునరుత్తత్తి శక్తిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. జీవం లేని నేల, సత్తువ పెంచలేని రసాయన ఎరువుల ద్వారా ఇది అసాధ్యమన్నారు. ఆరోగ్యవంతమైన జీవనం, అధిక ఆదాయం, అధిక దిగుబడులు, ఆరోగ్యవంతమైన పంట కావాలని దానికి సేంద్రీయ పదార్థాలను అందించి నాణ్యత గల అధిక దిగుబడులు పొందడమే సేంద్రీయ వ్యవసాయం. పశువుల ఎరువు, కోళ్ల ఎరువు, కంపోస్టు, వర్మి కంపోస్టు, పచ్చిరొట్ట ఎరువులు, పచ్చి ఆకు ఎరువులు, పిండి చెక్కలు వంటి సేంద్రీయ ఎరువులు భూసారాన్ని పెంచ డానికి ఉపయోగిం చాలన్నారు. సేంద్రీయ, జీవన, పచ్చిరొట్ల ఎరువుల పైర్ల సాగును ప్రోత్స హించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతు వేదికల ద్వారా రైతాంగానికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తు ందన్నారు. వ్యవసాయ శాఖ సూచి స్తున్న సేంద్రీయ పద్ధతులను పాటించి పర్యావరణ సమతుల్యతను, నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలన్నారు. స్వచ్ఛంధ సంస్థలు రైతులకు నేరుగా తమ సంస్థల ద్వారా రైతులకు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కారన్యక్రమంలో సంస్థ సభ్యులు బొల్లం సత్యం, నారపాక అంజి, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

*నిడమనూరు, జనవరి 27 ప్రభాతవార్త*



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపులో భాగంగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నారమ్మగూడెం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మందడి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కట్టెబోయిన వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు బైరెడ్డి నర్సిరెడ్డి, గౌరవ సలహాదారులు వేటేడు మట్టారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోల్ చిరంజీవి, బీసీ సెల్ అధ్యక్షుడు పాలకల వెంకులు యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ నాగులు, యువజన కమిటీ అధ్యక్షుడిగా చేగోడి మల్లేష్‌యాదవ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండా శ్రీనివాస్‌రెడ్డి, శివమారయ్య, రామిరెడ్డి, గోవిందరెడ్డి, నర్సిరెడ్డి, సైదిరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా: ఎమ్మెల్యే

*చండూరు, జనవరి 27 ప్రభాతవార్త*

మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా సమగ్రంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవార ం మండలంలోని నేర్మట గ్రామంలో రూ. 50 లక్షలు, జోగిగూడెంలో రూ. 30 లక్షలు, దోనిపాములలో రూ. 60 లక్షలు, తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో రూ. 30 లక్షలు, తుమ్మలపల్లి గ్రామంలో రూ. 50 లక్షలు, బంగారిగడ్డలో రూ. 60 లక్షలు, కోటయ్యగూడెంలో రూ. 20 లక్షలు, ఉడుతలపల్లిలో రూ. 30 లక్షలు, కస్తాల గ్రామంలో రూ. 90 లక్షలతో గ్రామపంచాయితీ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజి తదితర అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీసు ్సలతో నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని మహర్ధశ తీసుకురానున్నట్లు తెలిపారు. ముందుగా కస్తాలలో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను, అదే విధంగా గ్రామాల్లో బిఆర్‌ఎస్ జెండాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి కర్నాటి వెంకటేశం, ఎంపిపి



పల్లె కళ్యాణి రవికుమార్, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరగోని వెంకన్న, మున్సిపల్ అధ్యక్షుడు భూతరాజు దశరథ, వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాస్, కోడి వెంకన్న, యు. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ పాలకవర్గ సమావేశం

*మునుగోడు, జనవరి 27 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామపంచాయితీ ఉపసర్పంచ్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినందున ఈ నెల 24వ తేదీన ఉపసర్పంచ్‌ను పదవి నుండి తొలగించిన విషయం తెలిసిందే. శుక్రవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించి ఉపసర్పంచ్ స్థానంలో చెక్ పవర్‌కు గాను 7వ వార్డు సభ్యులు వర్ణాల రాంబాబును నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ సుజాత, వార్డు సభ్యులు ఆడపు సైదులు, బూడిద భారతమ్మ, బాకీ శ్యామల, వరకాల నరేందర్, వర్ణాల రాంబాబు, కార్యదర్శి బండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 27 ప్రభాతవార్త*



పట్టణంలోని సీతారాంనగర్‌కు చెందిన బొమ్మకంటి సైదులు గత ఆరునెలల క్రితం వ్యవసాయ మార్కెట్‌లో పనికి వెళ్లినపుడు వడ్ల బస్తాలు మీదపడటం వలన కాలు విరిగి గాయమైంది. కాలుకు ఆపరేషన్ జరగడం వలన గత ఆరు నెలలుగా ఇంటి వద్దనే ఉండి ఎటువంటి పనికి వెళ్లడంలేదు. రెక్కాడితే గానీ డొకా ్కడని సైదులు కుటుంబదీనస్థితిని చూసి ఓపెన్ ఐస్‌సొసైటి సభ్యులు శుక్రవారం వారికి ఒక నెల సరిపడా 25 కేజీల బియ్యం, 13రకాలనిత్యావసర సరుకులు అందించారు. ఓపెన్‌ఐస్ సొసైటి సభ్యులు సులువ చందు మాట్లాడుతూ ఇంటికి ఆధారమైన సైదులు అటు పనికి వెళ్లలేక ఇటు ఆస్పత్రి ఖర్చులు భరించలేక దీనస్థితిలో ఉన్నాడని దయచేసి ఆపదలో ఉన్నవారి కుటుంబాన్ని దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఈ సందర ్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొ సైటి సభ్యులు సులువ శ్రీను, మట్టపల్లి రవీందర్, పిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం


*మట్టంపల్లి జనవరి 27 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

*మట్టంపల్లి జనవరి 27 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని చిన్నపంగు గోపి ఇటీవల అనారోగ్యంతో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో పలువురిసమాచారం మేరకు గ్రామసర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి శు క్రవారం అతనికి రూ.5వేలు ఆర్థికసహాయం అందజే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి సహాకారంతో ఆస్పత్రిలో వైద్యసేవలు అందవిధంగా కృషి చేస్తానని, వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు మం జూరయ్యేలా కృషి చేస్తానన్నారు. ఇటీవల ఎస్సీ కాలనీలో మరుగుదొడ్లు లేనివారికి మరుగుదొడ్లు కట్టిస్తున్న సందర్భంగా వాటిని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము సైదులు, నాగరాజు, వెంకన ్న, వీరస్వామి, జోషు, సైదులు పాల్గొన్నారు.

# పంచాయతీ సమావేశంలో మహిళా సర్పంచిపై ఉపసర్పంచి దుర్భాషలు..

## కంటతడిపెట్టిన సర్పంచి

## పోలీస్‌స్టేషన్‌కు చేరిన డిండి పంచాయితీ

డిండి, జనవరి 27 ప్రభాతవార్త

ప్రతి నెలా జరిగే గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం రసాభాసాగా మారింది. శుక్రవారం డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న అధ్యక్షతన జరిగింది. తొలుత గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు చర్చకు రాగా ఉపసర్పంచి నూకం వెంకటేష్ తనకు గణతంత్ర వేడుకలకు ఎందుకు ప్రత్యేకంగా ఫోన్ చేయలేందంటూ వాదించడంతో పంచాయతీ కార్యదర్శి కలుగజేసుకొని గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరికి ఆహ్వానపత్రాలను పంపించామని, దానిపై సంతకాలు కూడా చేశారన్నారు. దీంతో వాదన అలా కొనసాగుతుండటంతో సర్పంచి మేకల సాయమ్మకాశన్న కలగజేసుకొని ఈ విషయాలు తర్వాత మాట్లాడుతకుందాము ముందుగా సమావేశాన్ని కొనసాగించాలని అభ్యర్థించారు. గత ఆరు మాసాలుగా బిల్లులు ఆగిపోయాయని, గ్రామంలో చేసిన పనులకు బిల్లులు రావాల్సి వుందని, గ్రామంలో మోటార్లు కాలిపోవడంతో నూతన మోటార్లను బిగించడం, రిపేర్లు చేయించడం వంటి పనులకు బిల్లులకు చెక్కులపై సంతకాలు పెట్టాలని జాయింట్ చెక్‌పవర్ సభ్యుడైన ఉపసర్పంచి నూకం వెంకటేష్‌ను కోరగా సంతకాలు పెట్టకపోగా సర్పంచిపై దుర్భాషలాడుతూ అసభ్య పద జాలంతో దూషించాడు. అనవసరమైన మాటలు మాట్లాడకుండా ముందుకు పోవాలని, గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచి కోరడంతో ఆగ్రహోద్యుడైన ఉపసర్పంచి సర్పంచిపై చేయిచేసుకొని, నెట్టడంతో మహిళా సర్పంచి కిందపడిపోయింది. దీంతో అక్కడవున్న సిబ్బంది, వార్డుసభ్యులు జోక్యం చేసుకొని వివాదాన్ని సద్దుమణిగిపించారు.

**కన్నీటి పర్యాంతమైన మహిళా సర్పంచి....**

ఈ సందర్భంగా డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న మాట్లాడుతూ తాను మహిళా సర్పంచిని అయినప్పటికీ గ్రామాభివృద్ధికొరకు ఎంతగానో శ్రమిస్తున్నామని, గౌరవ ఎమ్మెల్యే రవీ ంద్రకుమార్ సహకారంతో ఎన్నో అభివృద్ధి నిధులను తీసుకువచ్చి డిండిలో అనేక వార్డుల్లో సిసి రోడ్లు వేయిస్తున్నామని, బిల్లులు చెల్లించాల్సి వుండటంతో సంతకం చేయాల్సిందిగా ఉపసర్పంచిని కోరడంతో పదిశాతం కమీషన్ ఇవ్వాలంటూ కార్యదర్శిపై ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. ఎన్నో తీర్మాణాలపై, చెక్కులపై సంతకాలు చేయకుండా అభివృద్ధికి తీవ్ర విఘాతం కల్పిస్తున్నాడన్నారు. తాము ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. ఉపసర్పంచి నుంచి తమకు ప్రాణహాని ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళా ప్రజాప్రతినిధినైన తనను ఈ విధంగా దౌర్జన్యం చేయడం ఎంతవరకు సబబంటూ కన్నీటి పర్యాంతమైంది. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈమేరకు డిండి పాలకవర్గంలోని సర్పంచి, ఉపసర్పంచిల నుంచి ఫిర్యాదులు అందినట్లు డిండి ఎస్ఐ సురేష్ తెలిపారు.

# ఎంపిపి కుమారుడిని ఆశీర్వదించిన మంత్రి జగదీష్‌రెడ్డి

## హాజరైన ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, గాదరి కిశోర్

కట్టంగూర్, జనవరి 27 ప్రభాతవార్త



శాలిగౌరారం ఎంపిపి గంటా లక్ష్మమ్మరాములు కుమారుడు, బిఆర్ఎస్ యువనేత గంటా శంకర్ వివాహ వేడుకలకు రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈమేరకు శుక్రవారం కట్టంగూర్‌లోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన వివాహానికి రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆశీర్వదించిన వారిలో నకిరేకల్, తుంగతుర్తి ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, జడ్పీటిసి తరాల బలరామ్, ఎంపిపిలు జెల్లా ముత్తిలింగయ్య, నరేందర్‌రెడ్డి, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్షులు అయితగోని వెంకన్నగౌడ్, ఊట్కూరి ఏడుకొండలు, నాయకులు గుండా శ్రీనివాస్, బచ్చుపల్లి గంగాధర్‌రావు, మాద యాదగిరి, చెనగాని సతీష్, శాలిగౌరారం, కట్టంగూర్ మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

# అధునాతన పద్దతిలో మెట్ట వరిసాగు

మాడ్గులపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:



అధునాతన పద్దతులను అనుసరిస్తూ నూతన పద్దతిలో వ్యవసాయం సాగుచేయడం రైతులు అలవర్చుకొని అధిక దిగుబడి సాధించాలని భారతీయ రాష్ట్ర సమితి మండల కార్యనిర్వాహక కార్యదర్శి కట్టా దామోదర్‌రెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలంలోని ఇందుగుల గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధునాతన పద్దతిలో మెట్ట వరిసాగు విధానంపై రైతు కట్టా దామోదర్‌రెడ్డి వ్యవసాయ భూమిలో శుక్రవారం క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ వీరస్వామి మాట్లాడుతూ యూరియా, పోటాష్, అడుగుపిండి కలిపి తయారు చేసిన గుళికలను మెట్టసాగు పద్దతిలో సుమారు 8నుండి 10అంగుళాల భూమిలో వేసి పైభాగంలో మెట్టవరి సాగు పద్దతిలో మూడు అంగుళాలలో విత్తనాలు వేయడం జరిగిందన్నారు. దీంతో భూమిలో పెట్టిన గుళికలతో మొక్కకు సరిపడా పోషకాలు అందించడంతో మంచి దిగుబడి లభిస్తుందన్నారు. ఈ విధానంతో రైతుకు అడుగుపిండి, పోటాష్, యూరియా భూమిలో వేసే అవసరం లేదన్నారు. వ్యవసాయంలో వచ్చిన సాంకేతిక పద్ధతులను, వ్యవసాయశాఖ నిపుణులు అందించే సలహాలు, సూచనలు పాటించి రైతులు తక్కువ నీరు, పెట్టుబడితో పంటలు సాగు చేసి అధిక దిగుబడి సాధించి ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఫెసిలిటర్ సుబ్బుసింగ్, సిబ్బంది రమేష్, రైతులు జెర్రిపోతుల వెంకన్న, చింతపల్లి సీతారాములు, కొడదల సైదులు, ఇండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారి సందర్శన

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 27 ప్రభాతవార్త



మండలంలోని సీతారాంపురం గ్రామంలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారి నందిని విచ్చేసి గ్రా మంలోగల శ్రీవపతి ఆంజనేయస్వామి గుడి అభివృద్ధి కొరకు గ్రామ ప్రజలు టిటిడి దేవస్థాన కమిటి వారి సహాయ ం కొరకు ఆర్జీపెట్టనైనది. దానిని విచారించుటకు ఆమె సందర్శించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శానంపూడి రజి త సైదిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు, ఎంపిటిసి వల్లభనేని విజయలక్ష్మి, ఉపసర్పంచ్ జానకిరాములు రామారావు, వార్డు మెంబర్లు వసంత, ఎల్లమ్మ, నాగమణి, అర్చకులు దామోదరాచా ర్యులు, గ్రామస్థులు నాగేశ్వరరావు, సీతారామయ్య, సత్యనారాయణ, రామనాధం, ధర్మారావు, ఉపేందర్, ముగేశ్వరరావు, నవీన్, నర్సింహారావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా కొనసాగిన మాడ్గులపల్లి మండల సర్వసభ్య సమావేశం

మాడ్గులపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:




మండలంలో ప్రజలు ఎదురొ్కంటున్న సమస్యలను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించి పరిష్కరించడం కోసం ప్రతి మూడు మాసాలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొనాలి ్సన ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపడం లేదు. వచ్చిన కొద్దిమందితోనే తూతుమంత్రంగా సమావేశం నిర ్వహించే మమ అన్పిస్తున్నారు. దీనికి ఉదాహరణ శుక్రవారం నిర్వహించిన మాడ్గులపల్లి మండల సర్వసభ్య సమావేశం అని చెప్పవచ్చు. ఎంపిపి పోకల శ్రీవిద్య అధ్యక్షతన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మండలంలోని 10మంది ఎంపిటీసీలకు గాను 5గురు మాత్రమే హాజరుకాగా 28 గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు గాను 10లోపు సర్పంచ్‌లు మాత్రమే హాజరు కావడం జరిగింది. వచ్చిన కొద్దిమందితో సమావేశం నిర్వహించి మండల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చర్చకు రాకుండా అధికారులు చదివి వినిపించిన నివేదికలతోనే ముగించారు. చిరుమర్తి గ్రామపంచాయతీకి కెటాయించిన పల్లె ప్రకృతి వనం స్థలం విషయంలో అధికారుల తీరును నిరసిస్తూ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం నిరసన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జడ్పీటిసి పుల్లెంల సైదులు, జడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి మోసిన్‌ఆలీ, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడి ్డతో పాటు పలువురు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు వివిధ శాఖల మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు పూడ్చివేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు

చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో చౌటుప్పల్ పెద్ద చెరువు నీరు అలుగుపోయే ప్రాంతంలో ఉన్న కల్వర్టును కొంత మంది రియల్ వ్యాపారులు తమ వ్యాపార లాభం కోసం పూడివేసిన విషయం తెలుసుకున్న బిజెపి కౌన్సిలర్లు సంఘటన స్థలాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఖబ్జా చేసేందుకు కల్వుర్టును పూడ్చివేయడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల విజయ సతీష్, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా తదితరులున్నారు.

# నాటు కోళ్ల పంపిణీ

బీబీనగర్, జనవరి 27 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్యశాల నందు ఎస్సీ, ఎస్టీలకు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం కోసం తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లబి ్ధదారులకు ఒక్కోక్కరికి 25 నాటు కోడి పిల్లలను ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, పశువైద్యులు ఉష, శిరీష, సిబ్బంది జాన్, సిద్దులు, నవనీత తదితరులున్నారు.

# నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన :ఎ.రంజిత్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,జనవరి27,ప్రభాతవార్త:



పిఏపల్లి మండలంలోని గుడిపల్లి పోలీసు స్టేషన్ నూతన ఎస్ఐగా ఎ.రంజిత్‌రెడ్డి శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వీరబాబు నల్లగొండ విఆర్‌కు బదిలీ చేయగా నల్లగొండ విఆర్ లో ఉన్న రంజిత్‌రెడ్డిని గుడిపల్లి పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తామన్నారు. నూతన ఎస్ఐకి సిబ్బంది పలువురు అభినందనలు తెలిపారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం; ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, జనవరి 27 ప్రభాతవార్త

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పిట్టంపల్లి, భాస్కర్లబాయి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని రూ.60లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిసి రోడ్ల అభివృద్ధికి లక్షలాది రూపాయలను మంజూరు చేశామని వెల్లడించారు. ప్రతి పల్లెను నందనవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ సందర ్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి గ్రామానికి చెందిన మహిళలు కోలాటాలు, డప్పులతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, నకిరేకల్ ఎఎంసి వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడసు కోటిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు బాబు, కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష, సర్పంచి చిన్నపాక పరశురాములు, పనస సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డె ఎ.సి.సైదిరెడ్డి, ఎపిఎం చాగోని వినోద, వ్యవసాయశాఖ ఎఓ ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.



**బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ..ఆర్థిక సహాయం..**

ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం మండలంలోని పిట్టంపల్లి, భాస్కర్లబాయి గ్రామాల్లో రూ.60 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం భాస్కర్లబాయి గ్రామానికి చెందిన గాదెపాక కృష్ణయ్య ఆనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారని, అనంతరం కత్తుల శంకరయ్యఅనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## ఆపదాలో ఉన్న పేదోడికి సిఎస్ ఫౌండేషన్ అండగా ఉంటుంది:గోలి యాదగిరి

పెద్దఅడిశర్లపల్లి,జనవరి27,ప్రభాతవార్త:



మానవత్వం చాటుకుంటున్న సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి యాదగిరి, పిఏపల్లి మండలం కేంద్రాన్నికి చెందిన నారయణదాసు శ్రీను కిడ్నీ సమస్యతో బాదపడుతూ ఇటీవల మరణించడంతో శ్రీను కుటుంబా పరిస్థితి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతు ంటే రోళ్ళకల్ గ్రామాన్నికి చెందిన సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి యాదగిరి శుక్రవారం నాడు 25వేయిల రూపా యలు ఆ కుటుంబాన్నికి ఆర్థిక సహాయం అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదాలో ఉన్న ప్రతిఒక్కరికి సిఎస్ ఫౌండేషన్ సహకరం అందించడం జరుగుతుందని అన్నారు.స్థానిక వ్యక్తి నమస్తే తెలంగాణ విలేకరి బోల్లిగోర్ల కొండల్ ఇట్టి విషయాన్ని తెలపడంతో వెంటనే స్పందించి సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ వారి భార్య పిల్లలకు సహాయం అందజేయడం జరిగింది. మండలంలో ఉన్న పేద ప్రజల కష్టాలను తెలుసుకోని వారికి తనవంతుగా ఆర్థిక సహయం అందజేస్తు.మనుషులలో కూడ మానవత్వ విలువలు ఉన్నాయని చెప్పుకోవడానికి సిఎస్ షౌండేషన్నే నిదర్శనం.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి :ఐసిడిఎస్ సరళ

పెద్దఅడిశర్లపల్లి,జనవరి27,ప్రభాతవార్త:

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఐసిడిఎస్ కొండమల్లేపల్లి ప్రాజెక్టు అధికారి సరళ అన్నారు.శుక్రవారం నాడు మండలం కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని కిషోర బాలికలకు బేటీ బబాచో-బేటీ పడావో కార్యక్రమంపై అవగాహణ సదస్సును కల్పించడంతో పాటు వ్యాస రచన పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులతో పాటు బాలికలు అన్నిరంగాల్లో పోటీ పడాలన్నారు.చిన్నతనంలో పెళ్లిళ్ల చేయడం వల్ల అనార్థాలు కలుగుతాయని,యుక్త వయస్సు వచ్చిన తరువాతే బాలికలకు పెళ్లిళ్ల చేయాలన్నారు.బాలికలు చదువులో ఎల్లప్పుడు ముందుండాలని సూచించారు. అమ్మాయిలు,అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేష్,చైర్మన్ జెల్లా వెంకటేశ్వర్లు,ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ మంజుల, రజిత,తారకమ్మ, ఉపాద్యాయులు సౌజన్య, రజిత, అంగన్వాడి టీచర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ ఉచిత వైద్య శిబిరాలు

చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని జైకేసారం సర్పంచు కె.సైదులు అన్నారు. జైకేసారంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అస్సోనిగూడెంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించగా డా॥శశిధర్ ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డా॥కాటం రాజు, మోహన్రావు, మల్లేశం,దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, గోపి, వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులున్నారు. అదే విధంగా చింతలగూడెం గ్రామంలో దివీస్ యాజమాన్యం సహకారంతో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, సర్పంచు ఆవుల రేణుక గణేష్ ప్రారంభిచారు. డా॥శ్రావణ్కుమార్ ఆద్వర్యంలో వైద్య సిబ్బంది పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై పోలీసుల కొరడా

**నారాయణపురం క్రాస్ రోడ్డులో స్పెషల్ డ్రైవ్..**

**భారీగా వాహనాల సీజ్**

చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త



ద్విచక్ర వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా రోడ్లపై నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాపిక్ సిఐ విజయ్ మోహన్ హెచ్చరించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారుల సూచన మేరకు నారాయణపురం క్రాస్ రోడ్డులో వాహణాల తనికీ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేక, మొత్తం లేకుండా, రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా వాహనాలను నడుపుతున్న వాహనదారులను గుర్తించి వారికి నెంబర్ ప్లేట్లపై, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పట్టుబడిన వాహనదారులకు ట్రాఫిక్ ఉల్లంఘన చట్టం కింద చలానా విధించి పోలీసులు వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బొడ్డుపల్లి సైదులు తదితరులున్నారు.

## మార్కండేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త

చౌటుప్పల్లోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయ 37వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం సుప్రభాతం, గణపతిపూజ, స్వస్తి వాచనం, ధ్వజారోహణ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ స్వామి ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహా, కార్యదర్శి గోశిక బావనారుషి, గంజి వెంకటేశం, బడుగు సుజాత నర్సింహా, వనం హరిక్రిష్ణ, సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, నోముల లత రఘునాథ్, కందగట్ల భిక్షపతి, బడుగు బలరాములు, గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు, గోశిక విఠలేశ్వర్, గుర్రం వెంకటేశం, వనం ధనుంజయ ్య, గుర్రం పాండురంగం తదితరులున్నారు.



## మేక పొటేళ్లను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

బీబీనగర్, జనవరి 27 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన గండు దుర్గయ్య యాదవ్ తన కు చెందిన మేకలను రోజు వారిగా మేకలను మేపుకుని సాయంత్రం మందను దొడ్డిలో తొలి ఇంటికి వచ్చారు. గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రెండు మేక పోతులను, ఒక మేకను దొంగించడం జరిగింది. వీటి విలువ సుమారు రూ.45 వేలు ఉంటుందని పెంపకం దారుడు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు పోలీసులు స్పందించి దుండగులను పట్టుకుని పెంపకం దారుడికి న్యాయం చేయాలని పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు సోము రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి పెంపకం దారుడిని పరమార్శించారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు గ్రామానికి వచ్చి బాదితుడి నుంచి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో గండు బుచ్చయ్య, గండు నర్సింమా, నోముల శ్రీను, బీరం శ్రీను తదితరులున్నారు.

## బస్వ లింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

బీబీనగర్, జనవరి 27 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం పడమటి సోమారంలోని శ్రీ లింగ బస్వేశ్వర స్వామి దేవస్థానం 10 నెలల హుండీ లెకి ్కంపు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీ ఆదాయం రూ.12.08 లక్షలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బి.సుమతి, ఈఓ జి.నరేందర్రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్, ధర్మకర్తలు గోరుకంటి ముత్యాలు, బద్దం అంజయ్య, బొమ్మగోని అంజమ్మ, యర్రబోతు భాస్కర్, గండు చంద్రయ్య, వాకిటి జయందర్రెడ్డి, ఆకుల బస్వయ్య, దీరావత్ పాండు, బద్దం సురేష్, నర్సింహా, రాజు, రాంసింగ్, వీరయ్య, వాణి, నిత్యానంద్ తదితరులున్నారు.

# నాన్నమాట నిలిపా..విద్యార్థినిల సమస్యలు తీర్చా: ఎమ్మెల్యే భగత్‌కుమార్



త్రిపురారం, జనవరి 27 ప్రభాతవార్త

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి శాశ్వత భవనం లేని విషయాన్ని దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య దృష్టికి తీసుకెళ్లడంతో స్థానిక రెడ్డీస్‌ల్యాబరేటరీస్ యాజమాన్యానికి సమస్యను వివరించిన తన తండ్రి మాట కొరకు ఆ పాఠశాల శాశ్వత భవనానికి తనవంతు కృషి చేసి తన తండ్రి మాట నిలిపానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని స్థానిక కెవికె ఇచ్చిన ఎకరం స్థలంలో రెడ్డీస్‌ల్యాబరేటరీస్ యాజమాన్యం సహకారంతో రూ. 2కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న పాఠశాల శాశ్వత భవనానికి రెడ్డీస్‌ల్యాబరేటరీస్ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, లైజన్ అఫీసర్ శరత్‌చంద్రారెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 14ఏళ్లుగా శాశ్వత భవనం లేక అరకొర వసతులతో అద్దె భవనాలు కాలం వెళ్లదీసిన విద్యార్థులు స్థానిక బాబు సాయి పేట పాఠశాలలో తాత్కాలికంగా పాఠశాల నిర్వహిస్తున్న విషయమై కలెక్టర్‌తో సంప్రదించి స్థలం కోటాయించడంతో పాటు యాజమాన్యం ముందు కొచ్చి పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయడం అభినందనీయమన్నారు. పాఠశాల నిర్మాణంలో కృషి చేసిన ఎంఇఓ బాలాజీనాయక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి భారతి, నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి , వైస్‌ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిటిసిలు యాదగిరి, అంబటి రాము, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, ఫామోజు వెంకటాచారి, తహశీల్థార్ కెసి ప్రమీల, సర్పంచులు అడవయ్య, శ్రావణ్‌కుమార్, ఎఎంసి డైరెక్టర్ తిక్కబోయిన నాగరాజుయాదవ్, ఎఇ రవీందర్‌రెడ్డి , నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, జానయ్య, రవి, మాదా ధనలక్ష్మి, ప్రత్యేకాధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక అదర్శ పాఠశాలలో రూ.12లక్షల వ్యయంతో నిర్మించిన ల్యాబ్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ బూర్గ నిర్మలతో కలిసి ప్రారంభించారు.

## గంగాధర్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే

మిర్యాలగూడ క్రైం, జనవరి 27 ప్రభాతవార్త



సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుడు తిరునగరు గంగాధర్ సేవలు చిరస్మరణీయమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద ఏర్పాటు చేసిన అయన విగ్రహానికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు, అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గంగాధర్ 3వ వర్ధంతి సందర్భంగా తన కుమారుడు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభలో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ మొదటి సర్పంచ్‌గా పట్టణాభివృద్ధి కోసం సేవలందించడంతో పాటు కార్మిక నాయకుడుగా వారి సమస్యల పట్ల ఎనలేని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బండారు కుశలయ్య, చిట్టిబాబునాయక్, మెరుగు రోశయ్య, కౌన్సిలర్లు మల్గం రమేష్, ఉదయ్‌భాస్కర్, నాయకులు సైదిరెడ్డి, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

మిర్యాలగూడ రూరల్, జనవరి 27 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగు పరిచి వాటిని బలోపేతం చేయడానికి ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర అగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని అలగడప గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి పనులకు ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే నిరుపేద వర్గాల విద్యార్థులకు అధునీక వసతులతో అన్ని సౌకర్యాలు కల్పించేందకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. వేసవి సెలవుల అనంతరం అన్ని పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, కౌన్సిలర్లు రవి, నాగలక్ష్మి, కమిలిభీమ్లానాయక్, డిఈ వెంకటేశ్వర్‌రావు, ఎంఇఓ బాలాజీనాయక్, ఎఈ అదినారాయణ, ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రప్రసాద్, నర్సి రెడ్డి పాల్గొన్నారు.



## ఆధార్ అనుసందాన ప్రక్రియను వేగవంతం చేయాలి: పిడి కాళిందిని

మిర్యాలగూడ రూరల్, జనవరి 27 ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం సవరించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను పారదర్శకంగా చేపట్టేందుకు అందుబాటులో ఉన్న కేంద్ర ప్రభుత్వ నూతన సాంకేతికతకు ఉపయోగపడేలా జాబ్‌కార్డుకు అదార్‌కార్డును అనుసందానం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు కాళిందిని అన్నారు. శుక్రవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె రికార్డులను పరిశీలించి అనుసందాన ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం అమె మాట్లాడుతూ ఉపాధి హామీ మిర్యాలగూడ క్లస్టర్ పరిధిలో నిర్దేశిత కార్డులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పనులపై సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, లక్ష్య చేదనలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం పయిడిమర్రి సురేష్, ఇసి కళావతి, టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, రేణుక, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల పనులు ప్రారంభం: ఎమ్మెల్యే భగత్‌కుమార్

త్రిపురారం, జనవరి 27 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఇందిరమ్మకాలనీలో రూ.20లక్షల ప్రత్యేకాభివృద్ధి నిధులతో నిర్మించిన సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి గ్రామపంచాయతీకి ప్రత్యేకాభివృద్ధి నిధులను కేటాయించారని, దాంతో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అయా గ్రామాల రూపురేఖలు మారయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి , సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి , ఎఇ గార్లపాటి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

### -ఒకరి పరిస్థితి విషమం

మిర్యాలగూడ క్రైం, జనవరి 27 ప్రభాతవార్త





మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సమీపంలో కెఎస్‌ఎ ఫంక్షన్‌హాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామానికి చెందిన యువతి వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన యువకునితో స్థానిక ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న వివాహా వేడుకలకు వారి తరుపు బంధువులుగా కేతపల్లి మండలం తాళ్లకు చెందిన మృతుడు పట్టెటి సిద్ధూ(21), వేములపల్లి మండలం అమనగల్లుకు చెందిన పాములపాటి ఎల్లమ్మ(50)లు వెళ్లారు. వివాహా వేడుకలు ముగించుకొని తన పెద్దమ్మ మృతురాలు ఎల్లమ్మ అమె మనుమరాలు లక్ష్మితో కలిసి మృతుడు తన ద్విచక్రవాహనంపై కోదాడ-జడ్చర్ల ప్రధానరహదారిపైకి వాహనాన్ని మళ్లిస్తుండగా హలియా నుండి మిర్యాలగూడకు వెళ్తున్న కారు వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో సిద్ధూ, ఎల్లమ్మలు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉండడంతో ఘటన స్థలానికి చేరుకున్న బంధువుల అరోధనలు మిన్నంటాయి. మృతురాలి మనుమరాలు లక్ష్మి ప్రమాదంలో ఎగిరి పొలంలో పడినట్లు తెలిపారు. ఘటనపై సమాచారం తెలుసుకున్న డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు తమ సిబ్బందితో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను ఏరియా అసుపత్రికి తరలించడంతో పాటు తీవ్రంగా గాయపడిన లక్ష్మిని చికిత్స నిమిత్తం తరలించారు. ఘటన స్థలంలో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. మృతుడు సిద్ధూ సూర్యాపేటలో డిగ్రీ ఫైనల్‌ఇయర్ చదువుతున్నాడని, మృతురాలికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. వారందరు వివాహితులు కావడంతో పెద్ద కుమార్తె బిడ్డ లక్ష్మి. క్షతగాత్రురాలు బొల్లేద్దు లక్ష్మి మాడ్గులపల్లి మండలం చర్లగూడెంకు చెందిన అమె కుక్కడంలోని కస్తూర్బా విద్యాలయంలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్నట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, జనవరి 27 ప్రభాతవార్త



అందత్వ రహిత తెలంగాణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు 2వ విడతను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక రైతువేదికలో నిర్వహిస్తున్న కంటివైద్య శిబిరాన్ని అయన పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకొని ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. రోగులకు వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను వైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి ధనావత్ భారతి, ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి , తహశీల్దార్ కెసి ప్రమీల, వైస్‌ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, నాయకులు నరేందర్, ఫామోజు వెంకట్రాచారి, రామచంద్రయ్య, ఎస్‌కె దస్తగిరి, మాదా ధనలక్ష్మి, శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రవి, ఎంపిటిసిలు అంబటి రాము, గట్టు యాదగిరి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### సిఎంఅర్ఎఫ్ చెక్కుల పంపిణీ:

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 28మంది బాధితులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలకు ఉచితమైన వైద్యంతో పాటు కార్పోరేట్ వైద్య సౌకర్యాలకు అవసరమైన నిధులను ముఖ్యమంత్రి సహాయనిధి కింద అందించిన ఘనత కెసిఅర్‌కే దక్కిందన్నారు.

## కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపిపి, జడ్‌పిటిసి**

*గరిడేపల్లి జనవరి 27 ప్రభాతవార్త*

తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తన ఆలోచన నుంచి వచ్చిన మంచి పథకమే కంటి వెలుగు అని పేదలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి పోరెడ్డి శైలజ రవీందర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని పొనుగోడు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు సందర్శించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు ఉపయోగించుకొని కంటి సమస్యలను దూరంచేసుకోవాలన్నారు. కంటి వెలుగు కార్య క్రమాన్ని ఉపయోగించుకుంటున్న ప్రజలకు సిబ్బంది ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకుంటున్న ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పొనుగోడులో కంటి వెలుగు కేంద్రంలో ఏర్పాట్లు చూసు కుంటున్న సర్పంచ్ జోగు పిచ్చిరెడ్డిని అభినందించారు. ఈ కార్య క్రమంలో ఎంపిడివో వనజ, మండల అధికారులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## హుటాహుటిన డిఎస్‌పి, సిఐ మేళ్లచెరువు రాక ఉత్తమ్‌తో చర్చ

*మేళ్ళచెరువు జనవరి 27 ప్రభాతవార్త*



పార్లమెంట్ సభ్యుడు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నచ్చజెప్పి పోలీస్ స్టేషన్‌లో ధర్నా, నిరసనలను విరమింపజేసేందుకు సూర్యపేట డిఎస్‌పి నాగ భూషణ్‌రావు, సిఐ నాగదుర్గాప్రసాద్ హుటా హుటిన మేళ్ళచెరువు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎంపి ఉత్తమ్‌తో చర్చించి వివిధ కేసుల వివరాలు తెలుసుకొని న్యాయం చేస్తామని ఉత్తమ్‌కు హామీ ఇచ్చి ధర్నా, నిరసనల కార్యక్రమాలను విరమింపజేశారు.

## నిరుపేద కుటుంబాలకు ఫౌండేషన్ అండగా ఉంటుంది

*చింతలపాలెం జనవరి 27 ప్రభాతవార్త*



నిరుపేద కుటుంబాలకుసహాయం చేయడంలో జై భీమ్ ఫౌండేషన్ ఎల్లపుడు అండగా ఉంటుందని ఫౌండేషన్ గ్రామ అధ్యక్షులు డెక్కం గోపయ్య అన్నారు. మండలపరిధిలోని దొండపాడు గ్రామానికి చెందిన కత్తుల దానమ్మకు ఇటీవల ఆపరేషన్ జరిగింది. భర్తను కోల్పోయి కుటుంబపోషణ లేక ఇబ్బందిగా ఉండి జై భీమ్ ఫౌండేషన్ సభ్యులను సంప్రదించగా ఫౌండేషన్ సభ్యులు ఆమె కుటుంబానికి 25 కేజీల బియ్యం సహాయం చేసి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రమేష్, సభ్యులు సత్యం, గోవిందు, లోకేష్, పాపారావు, కోటయ్య, చిన వెంకటేశ్వర్లు, ముత్తయ్య, రాజు, కరుణాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేరటి కోళ్ల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 27 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని పశువైద్య ఆస్పత్రి ఆవరణలో పేరటి కోళ్ళ పెంపకం పథకం ద్వారా 80 శాతం సబ్సిడీతో మంజూరు అయిన 44 యూనిట్స్‌కు పేరటి కోళ్లను ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి బచ్చనబోయిన గాలయ్య, ఎంపిడిఓ రాములు, పశువైద్య అధికారి అభినవ్, సోమనబోయిన చంద్రశేఖర్, లబ్దిదారులు తదితరులున్నారు.

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

**-వేములపల్లి మండలంలో 2కోట్ల20లక్షల సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన**

*వేములపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. వేములపల్లి మండలంలోని బుగ్గబావిగూడెం, వేములపల్లి, శెట్టిపాలెం, మొల్కపట్నం గ్రామపంచాయతీలలో ఎస్‌డిఎఫ్, ఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.2కోట్ల20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న సీసీరోడ్ల పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మొల్కపట్నం గ్రామపంచాయతీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో డప్పుచప్పుళ్లతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి బంగారు తెలంగాణగా మారుస్తున్నామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికి అందేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు పాలకుల కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని గుర్తించి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండదండగా నిలిచి కెసిఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేసే రేపటి బంగారు భారతదేశం సాధనలో భాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీత, జడ్పీటిసి ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధని, పంచాయతీరాజ్ డిఈ వెంకటేశ్వర్‌రావు, ఎంపిడిఓ అజ్మీరా దేవిక, ఏఈ చిల్లంచర్ల ఆదినారాయణ, సర్పంచ్‌లు అనిరెడ్డి నాగలక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, మజ్జిగపు పద్మసుధాకర్‌రెడ్డి, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డిలతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నుంచి పశువులను రక్షించుకోవాలి

**- జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి**

*చింతలపాలెం జనవరి 27 ప్రభాతవార్త*



వ్యాధుల నుండి పశువులను రక్షించుకోవాలని జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. పశువులకు సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పశువులకు గర్భకోశవ్యాధి మందులు, ఎముకలపొడి,టానిక్‌లు ఉచితంగా అందజేశారు. పశువులు ఈనిన వెంటనే బలమైన ఆహారం సమీకృతదాణ, ఖనిజ లవణ మిశ్రమాన్ని పెట్టాలన్నారు. పశువులకు మేత, నీరు పుష్కలంగా అందించాలన్నారు. ఈ శిబిరంలో దళిత బంధు ద్వారావచ్చిన గేదెలకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ షేక్ బురాన్‌బీ, జడ్‌పిటిసి చింతరెడ్డి చంద్రకళ, వైద్యులు రమేష్, మధు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా సిఎస్ ఫౌండేషన్ ఉంటుంది:గోలి యాదగిరి

*పెద్దఅడిశర్లపల్లి,జనవరి27,ప్రభాతవార్త:*



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సిఎస్ ఫౌండేషన్ ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటా మని ఆ సంఘం చైర్మన్ గోలి యాదగిరి అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను అభ్యసించడంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు సహాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరళ,గోలి శ్యామ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# దర్గాలో ప్రత్యేక పూజలు

*పాలకవీడు, జనవరి 27 ప్రభాతవార్త*



టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం జాన్‌పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి జాని ఇంటి నుండి దట్టీ కట్టుకుని గంధం ఎత్తుకుని జాన్‌పహాడ్ దర్గా వరకు ఊరేగింపుగా వచ్చారు. దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగింది తప్ప గత ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. జాన్‌పహాడ్ దర్గాకు తక్షణమే రూ. 25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో సుమారు రూ. 70 లక్షలతో జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధి చేశానని, నేరేడుచర్ల నుండి జాన్‌పహాడ్ రోడ్డు, మఠంపల్లి నుండి జాన్‌పహాడ్‌కు రోడ్డు వేసింది తన హయాంలోనేనని గుర్తు చేశారు. వక్ఫ్‌బోర్డును అధికార ప్రభుత్వం ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్‌కు మారిన టిఆర్ఎస్‌కు వీఆర్ఎస్ తప్పదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్‌కు ఇదే వారి చివరి బడ్జెట్ అని జోస్యం చెప్పారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలన్నారు. గిరిజన, దళితులందరికి దళిత, గిరిజన బంధు ఇవ్వాలన్నారు. ప్రజాప్రతినిధులైనా, అధికారులైనా రాజ్యాంగానికి లోబడి పనిచేయాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ గోపాల్, మోతీలాల్, సుబ్బారావు, అన్నపురెడ్డి అప్పిరెడ్డి, జితేందర్‌రెడ్డి, సప్పిడి నాగిరెడ్డి, ప్రకాష్, వెంకట్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

*నల్లగొండ అర్బన్,27జనవరి, ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీశ్‌రెడ్డిని జిల్లా ఎస్పీ అపూర్వరావ్ మర్యాదపూర్వకంగా కలిశారు.



# ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరగాలి






వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా జరగాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్లను కోరారు. శుక్రవారం రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విద్యా శాఖ డైరెక్టర్ శ్రీ దేవసేన, రాష్ట్ర విద్యా మౌలిక వసతుల సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆమె జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, పదో న్నతులు ఇచ్చిన సమయంలో పూర్తి చేసి సీనియారిటీ, వేకెన్సీస్ యొక్క జాబితా నోటీస్ బోర్డులో డిస్ప్లే చేయాలని, మెడికల్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా వేకన్సీస్ లేకుండా చూడాలని ఆమె అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనఊరు మనబడి కార్యక్రమం జిల్లాలో త్వరలో ప్రారంభం చేసుకునేందుకు అన్ని చర్యలు చేపడుతునందున మోడల్ స్కూల్‌లలో అన్ని పెయింటింగ్ పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన మోడల్ పాఠశాలల్లో సంపూర్ణంగా పనులు పూర్తి చేసి జనవరి 30 నాటికి 32 పాఠశాలలు ప్రారంభంకు సిద్ధంగా ఉన్నట్లు, మండలానికు రెండు చొప్పున ఎంపిక చేసినా మిగతా పాఠశాలల్లో కూడా అన్ని పనులు ఫిబ్రవరి 10వతేదీ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు సంబంధించి ఖాళీల జాబితా, సీనియర్టీ జాబితా వెబ్ సైట్‌లో పొందు పరిచినట్లు తెలిపారు. ఈ వీడియో వికాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, డి.ఈ. ఓ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో రైతులకు అధిక దిగుబడులు

కెవికె శాస్త్రవేత్తలు

మోతె, జనవరి 27, ప్రభాతవార్త:



పంట మార్పిడి చేసి కొత్త సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కెవికె శాస్త్రవేత్తలు డి.నరేస్, కిరణ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రావిపమాడ్ గ్రామంలోని రైతు వేదికలో శ్రీ అరవింద కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి, జాతీయ ఆహారం భద్రత పథకం పప్పు దినుసుల పెసర పంటలపై సామూహిక ప్రధర్శన క్షేత్రంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులు వాడటం మూలాన ఖర్చు తగ్గడంతో పాటు పంట దిగుబడి సాదించవచ్చని తెలిపారు. ప్రతి రైతు జీవన, సేంద్రియ ఎరువులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పెసర, మినుము పంటలలో చీడపీడలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అనంతరం రైతులకు పెసర పంటకు జీవన ఎరువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి యు. కార్తీక్, రైతులు పి. మల్లారావు, కె. మధుసుదన్‌రెడ్డి, బి. మహేందర్, కె. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నం రోడ్డు... ప్రయాణం నరకం

- కంకరతేలి గుంతలమయంగా మారిన తిరుమలగిరి
- తాటిపాముల రహదారి
- ఏళ్ల తరబడి మరమ్మతుకు నోచుకోక ఇబ్బంది పడుతున్న ప్రయాణీకులు



తిరుమలగిరి జనవరి 27 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలకేంద్రం నుండి తాటిపాముల గ్రామానికి వెళ్లే రోడ్డు కంకరతేలి గుంతలమయంగా మారింది. ఈ రోడ్డు 10 నుండి 12 సంవత్సరాల క్రితం నిర్మించారు. రోడ్డు నిర్మాణం నాసిరకంగా చేపట్టడంతో కొని రోజులకే కంకర తేలి గుంతలమయంగా మారింది. ఈ రోడ్డు వెంట కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా మారింది. నిత్యం ఈ రోడ్డుపై అనేకమంది వాహనదారులు ప్రయాణిస్తుంటారు. కానీ రహదారి అధ్వాన్నంగా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. 7 కి.మీ దూరం ఉండే ఈ రహదారి అంతా ధ్వంసమైనా సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదు. తాటిపాముల గ్రామస్థులు జనగామ జిల్లా మండ్రాయి నుండి తిరుమలగిరికి వెళ్లాల్సి వస్తుంది. దీని వలన ప్రయాణీకులకు దూరం భారం పెరిగి ఇబ్బందిగా మారుతుంది. అంతేగాకుండా ఆటోలు, బస్సులలో వెళ్లాలంటే ఛార్జీలు కూడా ఎక్కువవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వర్షాకాలంలో మరిన్ని ఇబ్బందులు ..**

తాటిపాముల గ్రామం నుండి రైతులు, ప్రజలు వారి అవసరాలకు తిరుమలగిరికి వెళ్లేందుకు అనేకమంది ఈ రహ దారి వెంటనే వెళు తుంటారు. కానీ రోడ్డు మొత్తం కంకరతేలి గుంతలుగా మారడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతునా న్నరు. వర్షం పడితే రోడ్డు పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారుతుంది. గుంతలలో నీరు చేరుతుండటంతో ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవు తున్నారు. ఏళ్లు గడుస్తున్నా రోడ్డుకు మరమ్మతులుచేయడం లేదని గ్రా మస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు బాగుచేయాలని కోరు తున్నారు.

**ప్రతిపాదనలు పంపించాం..**

**ఏఈ రవికుమార్..**

తాటి పాముల-తిరుమలగిరి రహదారి మరమ్మతుల కోసం అధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే రోడ్డు మరమ్మతులు చేపడతాం.

**రోజు ఇబ్బంది పడుతునా న్నం..సర్ధార్ రాజన్న**

ప్రతిరోజు తాటిపాముల నుండి తిరుమలగిరికి వెళ్లి రావాలంటే నరక యాతన అవుతుందని అదేకాకుండా తాటిపాముల గ్రామం నుండి వందలాది మంది వివిధ పనుల నిమిత్తం మంలకేంద్రానికి వెళ్లి వస్తుటారు. కానీ రోడ్డుపై కంకర తేలి గుంతలు పడటంతో ఇబ్బందులు పడుతునా న్నం. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

# ఇండియన్ పోస్టు పేమెంట్ బ్యాంక్ సేవలపై రేషన్‌డీలర్లకు అవగాహన సదస్సు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



తపాలా శాఖ వారు గ్రామాలలో వారి ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంకు సేవలు ప్రారంభించే క్రమంలో ప్రభుత్వ చౌక ధరల దూకాణం డీలర్లచే నిర్వహించవలసినదిగా ప్రబుత్వం కొరనందున ఇట్టి సేవలు వినియోగించుటకు శుక్రవారం నల్లగొండ పట్టణంలో రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా పౌరసరఫరాలశాఖ ధికారి వి.వెంకటేశ్వర్లు, సీనియర్ మేనేజర్లు ఇండియన్ పోస్టు పేమెంట్స్ బ్యాంక్ నల్లగొండ, సూర్యాపేట పి. ఫణిలక్ష్మీకాంత్, డి. రవీందర్‌నాయక్‌లు వివరిస్తూ ఇట్టి సేవల నందు కార్డు, పిన్ డివేజ్, ఆధార్ ఎన్రోల్మెంట్ పేమెంట్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ అన్సూరెన్స్, డిజిటల్ సేవింగ్ అక్కౌంట్స్ మరియు సపోర్టివ్ ప్రొడక్ట్స్, ప్రీమియం అక్కౌంట్ ఓపెనింగ్, ఆధార్ మొబైల్ అప్డేట్, ఇన్సూరెన్స్ సేవలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వన్ నేషన్ వన్ రేషన్‌లో భాగంగా ఇతర ర్రాష్టాల కార్డుదారులు ఈరాష్ట్రంలో తెలంగాణలో గల ఏ ప్రభుత్వ చౌక ధరల దుకాణం నందు అయిన యూనిట్ కు 5 కిలోల చొప్పున బియ్యం ఇవ్వబడునని, డీలర్లకు తెలియజేశారు. గత నెలలో ఇతర ర్రాష్టాలకు చెందిన రేషన్ కార్డులకు (15) మందికి రేషన్ ఇవ్వడం జరిగిందని, ప్రతి నెల (15) తేదీ వరకు బియ్యం ఇవ్వబడుతుందన్నారు. అలా ఇతర ర్రాష్టాల నుండి వచ్చిని కార్డుదారులకు వన్ నేషన్ వన్ రాషన్ లో భాగముగా వారికి ఐఎంపిడిఎస్ ద్యారా వారి ఆధార్ నమోదు చేసి వారికి ప్రబుత్వం వారు సూచించిన బియ్యం పంపిణీ చేయవలసినదిగా ఆదేశించారు. మరియు జిల్లా నందు (75) ప్రబుత్వ చౌక ధరల దుకాణం లను గుర్తించినట్లు వెల్లడించారు. అట్టి షాపు నందు తప్పని సరిగా ఎక్క బిల్డింగ్ నందు నిర్వహించాలని, అట్టి షాపు నందు కుర్చీలు త్రాగునీరు సౌకర్యం మరియు సరుకుల పట్టిక మరియు అమ్మకము పట్టిక ఖచ్చితముగా నిర్వహించాల్సిందిగా సూచించారు. ఈ సదస్సులో సివిల్ సప్లస్ డిప్యూటీ తహసీల్దార్లు మరియు గిర్దావర్లు మరియు ప్రతువ చౌకధరల దుకాణా డీలర్లు మరియు డీలర్ల ప్రతినిధులు సి. నాగరాజు, వై సత్యనారాయణ, కె.సూర్యా నారాయణ పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
యాదగిరి గుట్ట, యాదాద్రి,
భువనగిరి, భువనగిరి టౌన్,
భువనగిరి రూరల్, భువనగిరి క్రైం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364